విశాల తెలంగాణ

తెలుగు దినపత్రిక

Published from Mahabubnagar, Hyderabad

epaper.vishalatelangana.in | హైదరాబాద్ | సంపుటి:11 | సంచిక:303 | 18 ఆదివారం అక్టోబర్ 2026 | పేజీలు : 12 | వెల: రూ. 2/-

ఐపీఎల్ 2027 వేలానికి ముహూర్తం ఖరారు.. ఈసారి గోవాలో!

2

- ఐపీఎల్ 2027 వేలానికి తేదీ, వేదిక ఖరారు
- డిసెంబర్ 16న గోవాలో జరగనున్న ఆక్షన్
- మూడేళ్ల విరామం తర్వాత భారత్‌లో ఐపీఎల్ వేలం
- ఫ్రాంచైజీల కోరిక మేరకే స్వదేశంలో నిర్వహణ
- ఆటగాళ్ల జాబితా, పర్స్ వివరాలు త్వరలో వెల్లడి



మూడు దశల్లో సమగ్ర భూ సర్వే

- 285 గ్రామాల్లో సర్వే పూర్తి.. అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ
- వచ్చేనెల చివరినాటికి 1 దశ పూర్తికి సన్నాహాలు
- మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారు
- పాలేరు నియోజకవర్గంలో త్వరలో భూదార్ పట్టాల పంపిణీ
- రెవెన్యూ అధికారుల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

విశాల తెలంగాణ, హైదరాబాద్:

రాష్ట్రంలో భూ సమస్యలు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయించి, భూ యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను మూడు దశల్లో పూర్తి చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 285 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ యజమానుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఇప్పటికే ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని పేర్కొన్నారు.

2

చంద్ర బాబు ప్లాన్‌కు రేవంత్ సహకారం

తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర..


- తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ
- దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే నడుస్తున్నాయని విమర్శ
- గోదావరి జలాల తరలింపునకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- గోదావరి-కావేరి అనుసంధాన ప్రతిపాదనపై హరీశ్‌రావు అభ్యంతరం
- తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శ

విశాల తెలంగాణ - హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తూ తెలంగాణ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీళ్ల లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం చేతులెత్తేస్తోందని మండిపడ్డారు. అత్యంత కీలకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు.దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు అందుబాటులో ఉన్నప్పటికీ మూడు మాత్రమే నడిపిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. తాము అభ్యంతరాలు వ్యక్తం చేసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షపాతం నమోదైనా అక్కడ కరవు పరిస్థితులు, పంటల సాగుకు విరామం ప్రకటించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో తెలంగాణ నీటిని తరలించే ప్రతిపాదనలకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. గతంలో గోదావరి-బనకచర్ల, గోదావరి-నల్లమలసాగర్ ప్రతిపాదనలు ముందుకు సాగలేదని, ఇప్పుడు గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీ నేతలు ఇలాంటి ప్రతిపాదనలు చేయలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే ఏపీ పాలకులు కొత్త ప్రతిపాదనలను తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.



కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి



ఎల్ నినో ఎఫెక్ట్

- ఎల్ నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆందోళన
- విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో 20,000 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
- గతంలో చలిగా ఉండే అక్టోబర్‌లోనూ ఇప్పుడు ఎండల తీవ్రత
- వాతావరణ మార్పుల వల్లే ఈ పరిస్థితి నెలకొందన్న భట్టి

విశాల తెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు.గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



2

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తాం: పొన్నం ప్రభాకర్

- రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తామని మంత్రి పొన్నం హామీ
- అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తామని వెల్లడి
- సీసీఎస్ బకాయిల పరిష్కారానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి

విశాల తెలంగాణ - హైదరాబాద్

తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక భరోసా ఇచ్చారు.

సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు

షరతులతో బెయిల్...

- నిరసన యాత్రకు ముందు దీప్కేను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- నేడు బెయిల్ ఇచ్చిన మందిర్ మార్గ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు
- రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశం
- ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించరాదని షరతు
- కన్నాట్ ప్లేస్‌లో నిరసన యాత్రకు అనుమతి నిరాకరించిన పోలీసులు

విశాల తెలంగాణ -



కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు న్యూఢిల్లీలోని మందిర్ మార్గ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించిన న్యాయస్థానం, ఆయన విడుదలకు మార్గం సుగమం చేసింది.

అనిరుధ్-కావ్య పెళ్లి రిసెప్షన్..

మోదీ, విజయ్‌లను ఆహ్వానించిన మారన్ దంపతులు

- అనిరుధ్, కావ్య రిసెప్షన్ కు మోదీకి ఆహ్వానం
- తమిళనాడు సీఎం విజయ్‌కు సైతం ఆహ్వాన పత్రిక
- చెన్నైలో నవంబరు 21న రిసెప్షన్
- నవంబరు 11న గ్రీస్‌లో పెళ్లంటూ ప్రచారం
- వివాహ వివరాలను అధికారికంగా ప్రకటించని జంట

2





పోలీస్ యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు: డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్

- ప్రైవేట్, వినోద కార్యక్రమాల్లో పాల్గొనడంపై ఆంక్షలు
- సోషల్ మీడియాలో పోలీసుల డ్యాన్స్ వీడియోలు వైరల్ కావడంతో ఈ నిర్ణయం
- యూనిఫామ్ గౌరవాన్ని కాపాడాలని సిబ్బందికి సీవీ ఆనంద్ సూచన


2

తెలంగాణకు రేపటి నుంచి వర్ష సూచన..

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

2

- ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక
- ఉత్తర తమిళనాడు తీరంపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- హైదరాబాద్ సహా అనేక జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ



హైదరాబాద్‌లోనూ ఈడీ మెరుపుదాడులు...

ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

- హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు
- అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు
- దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు
- షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి
- కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ



2

18 ఆదివారం అక్టోబర్ 2026

విశాల తెలంగాణ
తెలుగు దినపత్రిక

హైదరాబాద్‌లోనూ ఈడీ మెరుపుదాడులు... ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

మొదటిపేజీ తరువాయి

మనీలాండరింగ్ నిరోధక చట్టం (ప్రీమీూ) కింద, ఈ కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొంది.“ఆల్ ప్యానెల్ ఎక్స్ఛేంజ్”, “వీ+వీ91” అనే ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణె, ముంబై, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన అధికారులు, ఎడ్జమ్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు.బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది. రాంధాని సంస్థ “ఐపైసా” (ఖుఖుఐఖ) అనే ప్రత్యేక పేమెంట్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించి, దాని ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆపరేటర్ల కోసం 200కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా లావాదేవీలు నడిపినట్లు ఈడీ గుర్తించింది.ఈ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ అక్రమ లావాదేవీలకు, నిధుల మళ్లింపునకు కొన్ని సహకార బ్యాంకులు కూడా సహకరించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బును మూడు మార్గాల్లో దేశం దాటించినట్లు గుర్తించారు. వాణిజ్య లావాదేవీల ముసుగులో ఓవర్ ఇన్వాయిసింగ్ ద్వారా, ఏపీఎంసీ యూనిట్ల పేరుతో తెరిచిన మ్యూల్ ఖాతాల నుంచి నగదు విత్‌డ్రా చేయడం ద్వారా, చివరిగా క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చి విదేశాలకు తరలించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది.

మూడు దశల్లో సమగ్ర భూసర్వే..!

మొదటిపేజీ తరువాయి

భూ సర్వేలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సంతృప్తే ప్రాధాన్యంగా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ సమస్యలు లేని తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ అధికారులతో భూ సర్వే పురోగతిపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలకు గానూ తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసి, నక్షాలు అందుబాటులో లేని గ్రామాలను కూడా కలుపుకొని మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 285 గ్రామాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది అతని జీవనాధారమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ యాజమాన్య హక్కులపై స్పష్టత తీసుకురావడంతో పాటు తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు పరిష్కారం చూపడంలో సమగ్ర రీసర్వే కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, సర్వే నంబర్ల ఉపవిభాగాలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దుల్లో మార్పులు చోటుచేసుకోవడం వంటి కారణాలతో భూముల అసలు హద్దులపై స్పష్టత కొరవడిందన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయ పద్ధతుల్లో సమగ్ర రీసర్వే చేపడుతున్నట్లు వివరించారు. గతంలో భూముల కొలతలకు ఉపయోగించిన గొలుసులు, కర్రలు, క్రాస్‌స్టాఫ్, మెజరింగ్ టేపుల వంటి సంప్రదాయ పరికరాలకు స్వస్తి పలుకుతూ డీజీపీఎస్, రోవర్లు, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా భూముల కొలతల్లో కచ్చితత్వం పెరగడంతో పాటు సర్వే వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరిచి, భవిష్యత్తులో సరిహద్దులపై వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అవసరమైన సాంకేతిక పరికరాలను సమకూరుస్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశామని, అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని వెల్లడించారు. రోవర్ల వినియోగంతో భూముల సర్వేను వేగంగా, కచ్చితత్వంతో నిర్వహించేందుకు వీలవుతుందని చెప్పారు.రీసర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా భూదార్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.డీజీపీఎస్ ద్వారా సేకరించిన సర్వే సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2 కోట్ల 29 లక్షలకు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందని తెలిపారు.

త్వరలో పాలేరులో భూదార్ పట్టాల పంపిణీ

రీసర్వే ద్వారా ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక సర్వే పటాలు సిద్ధమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా భూ యాజమాన్య హక్కులపై స్పష్టత పెరగడంతో పాటు భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల సమయంలో ఎదురయ్యే సమస్యలను తగ్గించేందుకు వీలవుతుందన్నారు.తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని నేలకొండపల్లి మండలం కొంగర గ్రామ పరిధిలో ఉన్న మొత్తం 665 ఎకరాలలో వందశాతం రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని త్వరలో భూదార్ పట్టాల పంపిణీ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.భూ రీసర్వేలో అధికారులు తప్పనిసరిగా అనుసరించాల్సిన విధానాలపై మంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో సర్వే నిర్వహించేందుకు వెళ్లే ముందు సంబంధిత పట్టాదారులకు విధిగా ముందస్తు నోటీసులు ఇవ్వాలని సూచించారు. సర్వే నిర్వహించే విషయం భూ యజమానులకు ముందుగానే తెలియజేయడం ద్వారా వారు అందుబాటులో ఉండి తమ భూములహద్దులను నిర్ధారించుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. సర్వేకు ఒకటి రెండు రోజుల ముందు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా చాటింపు చేయాలని సూచించారు. అదేవిధంగా, గ్రామాల్లోని ప్రభుత్వ భూములకు స్పష్టమైన మార్కింగ్ చేయాలని, గ్రామకంఠం హద్దులను నిర్ధారించిన తర్వాతే సర్వే చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, గ్రామకంఠం పరిధుల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో స్పష్టత తీసుకురావాలని సూచించారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ యజమానుల అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి, పరిశీలించి పరిష్కరించాలని మంత్రి తెలిపారు. సర్వే ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.భూ రీసర్వేను అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా భావించకుండా, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అత్యంత కీలక బాధ్యతగా గుర్తించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో, అంకితభావంతో పనిచేసి రీసర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.సర్వే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, భూ యజమానులు సంతృప్తి చెందేలా ప్రతి చర్య చేపట్టాలని స్పష్టం చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజా కోణంలోనే ఆలోచించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు.

ఐపీఎల్ 2027 వేలానికి ముహూర్తం ఖరారు.. ఈసారి గోవాలో!

మొదటిపేజీ తరువాయి

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అభిమానులకు బీసీసీఐ కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఐపీఎల్ 2027 సీజన్‌కు సంబంధించిన వేలం తేదీని, వేదికను బోర్డు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వేలం ప్రక్రియ డిసెంబర్ 16న గోవా వేదికగా జరగనుంది. ఈ మేరకు మొత్తం 10 ఐపీఎల్ ఫ్రాంచైజీలకు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) నుంచి శనివారం సమాచారం అందినట్లు తెలుస్తోంది.గోవాలోని ఐటీసీ గ్రాండ్ హోటల్ ఈ వేలానికి ఆతిథ్యం ఇవ్వనుంది. వేలానికి ఒక రోజు ముందు, అంటే డిసెంబర్ 15న ఫ్రాంచైజీల ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా బ్రీఫింగ్ సెషన్ నిర్వహించనున్నారు. బీసీసీఐ లాజిస్టిక్స్ బృందం ఇప్పటికే వాట్సాప్ సందేశం ద్వారా ఫ్రాంచైజీలకు ప్రాథమిక సమాచారం అందించగా, దీనిపై అధికారికంగా ఈ-మెయిల్ ద్వారా ధ్రువీకరణ రావాల్సి ఉంది.గత మూడు సీజన్లుగా ఐపీఎల్ వేలం విదేశీ గడ్డపైనే నిర్వహించారు.

తెలంగాణ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు ఎంపీ రవిచంద్ర

వరంగల్ విశాల తెలంగాణ అక్టోబర్ 17 :



సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ఆడబిడ్డలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన ఈ పండుగ సందర్భంగా ఆడబిడ్డలు ప్రకృతిని, పువ్వులను, గౌరమ్మను ఆరాధిస్తారని, బంధుమిత్రులతో కలిసి ఇష్టంగా, ఉత్సాహంగా, సంతోషంగా జరుపుకుంటారన్నారు. ?ఈ పండుగ చివరి రోజైన తొమ్మిదవ రోజున ఆడబిడ్డలు తంగేడు, గునుగు, గుమ్మడి, బంతి, చామంతి తదితర తీరొక్క పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి, పిల్లాపాపలతో కలిసి ఆడిపాడతారన్నారు. అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. ?మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమ సమయంలో బతుకమ్మ పండుగ ప్రజలను మరింత ఐకమత్యంతో ముందుకు నడిపించిందని ఆయన చెప్పారు. కేసీఆర్ పాలనలో ఈ పండుగను అధికారికంగా జరిపించడమే కాకుండా, మరింత ప్రాచుర్యం తీసుకువచ్చారని ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించడంతో ప్రఖ్యాత “ఆక్స్‌ఫర్డ్” డిక్షనరీలో “బతుకమ్మ” పదం చేర్చబడిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఈ విశిష్టమైన పండుగ సందర్భంగా రాష్ట్రంలోని మహిళామణులు, దేశవిదేశాల్లో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంపీ వద్దిరాజు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఆపదలో ఉన్న కార్మిక కుటుంబానికి అండగా ఎమ్మెల్యే జిఎంఆర్..!

మానవత్వంతో స్పందించి అంత్యక్రియల కోసం రూ.75 వేల ఆర్థిక సాయం..

పటాన్చెరు,అక్టోబర్ 17(విశాల తెలంగాణ ప్రతినిధి)

పొట్టకూటి కోసం సొంత రాష్ట్రాన్ని, ఆత్మీయులను విడిచి వచ్చి పటాన్చెరులో కార్మికుడిగా జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. కుటుంబ పెద్దను కోల్పోయిన విషాదంలో ఒకవైపు కన్నీరుమున్నీరవుతుండగా.. మరోవైపు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా ఆర్థిక స్థోమత లేక ఆ కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. ఈ విషాద సమయంలో విషయం తెలుసుకున్న పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) మానవత్వంతో స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అంత్యక్రియల నిమిత్తం తన సొంత నిధుల నుంచి రూ.75 వేల ఆర్థిక సాయం అందించి మానవీయతను చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని 24 పరగణాల జిల్లాకు చెందిన అమల్ ప్రమాణ్ గత కొంతకాలంగా తన కుటుంబంతో కలిసి పటాన్చెరు ప్రాంతంలోని స్థానిక పరిశ్రమలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో శ్రమిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆయన.. శుక్రవారం రాత్రి అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.కుటుంబ పెద్దను కోల్పోయిన దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని స్వరాష్ట్రానికి తరలించడం, అంత్యక్రియలు నిర్వహించడం మరింత భారంగా మారింది. కనీసం చివరిసారిగా తమ ఆత్మీయుడికి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించాలన్న కుటుంబ సభ్యుల ఆకాంక్షకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుగా నిలిచాయి.ఈ పరిస్థితిని ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి.. తన సొంత నిధుల నుంచి రూ.75 వేల ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, భవిష్యత్తులోనూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమం, భద్రత, ఆపద సమయంలో సహాయం అందించడం పట్ల తాము బాధ్యతతో వ్యవహరిస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.



సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు షరతులతో బెయిల్...

మొదటిపేజీ తరువాయి

ఈ నిరసన యాత్రకు ముందు సుమారు 20 మందికి పైగా పోలీసులు దీప్కే నివాసానికి వెళ్లి ఆయనకు రెండు నోటీసులు అందజేశారు. కన్నాట్ ప్లేస్ పరిసరాల్లో ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం వల్ల తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున అక్కడ నిరసనలు చేపట్టరాదని ఒక నోటీసులో పేర్కొన్నారు. గతంలో సమర్పించిన బాండ్ షరతులను ఉల్లంఘిస్తున్నారని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జారీ చేసిన రెండో నోటీసులో పోలీసులు హెచ్చరించారు.అక్టోబర్ 10న కూడా దీప్కే, ఆయన సహచరులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు ముందుజాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఏడాది పాటు శాంతియుతంగా ఉంటామని హామీ ఇస్తూ, ఒక్కొక్కరు రూ. 50,000 పూచీకత్తు సమర్పించి వారు విడుదలయ్యారు. సీజేపీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌లో ‘లెట్రో దో తిరంగా’ యాత్రను నిర్వహించాలని నిర్ణయించింది. అయితే, బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నందున, ఢిల్లీ పోలీసులు ఈ యాత్రకు అనుమతి నిరాకరించారు.

అనిరుధ్-కావ్య పెళ్లి రిసెప్షన్..

మోదీ, విజయ్‌లను ఆహ్వానించిన మారన్ దంపతులు

మొదటిపేజీ తరువాయి

ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్ టీవీ గ్రూప్ అధినేత కళానిధి మారన్ కుమార్తె కావ్య మారన్ వివాహ వేడుకపై ఆసక్తి పెరుగుతోంది. ఈ జంట వివాహ రిసెప్షన్‌కు రావాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌లకు ఆహ్వానం అందింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కావ్య, అనిరుధ్ వివాహ రిసెప్షన్‌కు రావాలని కోరుతూ కళానిధి మారన్ ప్రధాని మోదీకి ఆహ్వాన పత్రిక అందించారు. కాగా, ఈ కార్యక్రమంలో అనిరుధ్ తల్లిదండ్రులు కూడా పాల్గొన్నట్లు సన్ న్యూస్ వెల్లడించింది. అయితే ఈ భేటీకి సంబంధించిన ఫొటోల్లో అనిరుధ్ కనిపించలేదు. సీఎం విజయ్‌ను కలిసిన జంట తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను కూడా కళానిధి మారన్ కలిశారు. కావ్య, అనిరుధ్ రిసెప్షన్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను సన్ న్యూస్ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఇందులో అనిరుధ్ కూడా ఉండడంతో ఈ చిత్రాలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నవంబరు 21న రిసెప్షన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్టోబరు 16న ఈ వివాహ రిసెప్షన్ వివరాలను వెల్లడించారు. చెన్నైలో నవంబరు 21న వేడుక జరగనున్నట్లు తెలిపారు. కావ్య తల్లిదండ్రులు కళానిధి మారన్, కావేరి మారన్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. గ్రీస్‌లో పెళ్లి? అనిరుధ్, కావ్య నవంబరు 11న గ్రీస్‌లో వివాహం చేసుకోనున్నట్లు కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ పెళ్లి తేదీ, వేడుకల వివరాలను అనిరుధ్, కావ్య అధికారికంగా ప్రకటించలేదు.అనిరుధ్ ప్రముఖ సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందారు. ‘లియో’, ‘ఇండియన్ 2’, ‘కూలీ’, జైలర్ వంటి హిట్ చిత్రాలకు సంగీతం అందించాడు. కావ్య మారన్ సన్ టీవీ నెట్‌వర్క్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతోనూ ఆమెకు అనుబంధం ఉంది.

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తాం: పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

వారి పెండింగ్ బకాయిలను వీలైనంత త్వరగా చెల్లిం చేందుకు ప్రభుత్వం చర్యలు ని, ఈ చెల్లింపుల కోసం అవసరమైతే విలువైన ఆర్టీసీ భూములను విక్రయించేందుకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యునైటెడ్ ఫ్రంట్ నేతలతో పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన ఆయన... రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న బకాయిల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) బకాయిలతో పాటు, ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పొన్నం ప్రభాకర్ వివరించారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన రిటైర్మెంట్ ప్రయోజనాలను చెల్లించడానికి భూముల అమ్మకం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సుమారు 17,000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు రూ.980 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు గతంలో సంఘాలు వెల్లడించిన నేపథ్యంలో మంత్రి ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

పోలీస్ యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు: డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పోలీస్ సిబ్బంది యూనిఫామ్‌లో డ్యాన్సులు చేయడంపై రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇకపై యూనిఫామ్ ధరించి వినోద కార్యక్రమాల్లో పాల్గొన్నా, డ్యాన్సులు చేసినా కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన శుక్రవారం హెచ్చరించారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని పోలీస్ యూనిట్ల అధిపతులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల కాలంలో పలువురు పోలీసు సిబ్బంది, అధికారులు పండుగలు, ప్రైవేట్ కార్యక్రమాల్లో యూనిఫామ్‌లోనే డ్యాన్సులు చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గణేశ్ నిమజ్జనం, మేడారం జాతర, వీడ్కోలు సమావేశాలు వంటి సందర్భాల్లో జరిగిన ఈ ఘటనలు పోలీసు శాఖ క్రమశిక్షణపై ప్రజా విమర్శలకు దారితీశాయి. ఈ నేపథ్యంలో డీజీపీ తాజా ఆదేశాలు జారీ చేశారు.పోలీస్ యూనిఫామ్ అనేది బాధ్యత, అధికారం, క్రమశిక్షణకు ప్రతీక అని, దాని గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీజీపీ నొక్కిచెప్పారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడటం సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని స్పష్టం చేశారు.

తెలంగాణకు రేపటి నుంచి వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

మొదటిపేజీ తరువాయి

వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని హెచ్చరించారు.రేపు (అక్టోబర్ 18) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

18 ఆదివారం అక్టోబర్ 2026

విశాల తెలంగాణ
తెలుగు దినపత్రిక

ఓటు హక్కు కాపాడుకుందాం
మహిళలకు రక్షణ కల్పిద్దాం

- ఐకమత్యంగా బతుకమ్మ ఆడదామని నినాదంతో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

మహబూబ్ నగర్ అక్టోబర్ 17 (విశాల తెలంగాణ)


ఓటు హక్కును కాపాడుకుందాం అని మహిళలకు రక్షణ కల్పించాలని ఐక్యంగా అందరు బతుకమ్మ ఆడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగవ వార్డులోని దివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో శుక్రవారం రాత్రి ఘనంగా బతుకమ్మ సంస్థలు నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ బతుకమ్మను అంటే బతుకునిచ్చే తల్లి అని ఆడపిల్లను పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దం ఏదోమనే లక్ష్యంతో ప్రతి ఒక్క మహిళలు గ్రామ గ్రామాన బతుకమ్మలు ఆడాలని బతుకమ్మ పండుగలో కుల మత భేదాలు లేకుండా అందరూ కలిసి నుంచి ఉండాలని తెలిపారు ఓటు హక్కు పరిరక్షణకే ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సరుకు వ్యతిరేకంగా మహిళలు పురుషుల్లో అందరూ అధిక సంఖ్యలో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు రన్నకాలంలో ఓటుకు పరిరక్షణకై జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది అన్నారు బీజేపీకి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు అధికమయ్యాయని బిజెపి మంత్రి కుమారులే మహిళలపై దాడు చేసి పోక్సో



కేసులో ఇరుకబడుతున్నారని గుర్తు చేశారు గ్రామ కాలంలో మహిళల రక్షణ కొరకు పోరాటం చేయాలని ఆ పోరాటంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ముందుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలచందర్ కాలనీవాసులు రామాంజనేయులు గోపాల్ వందన రాజేశ్వరి మల్లీశ్వరి నవిత చిన్నమ్మ ఆశమ్మ శివ మహేష్ తదితరులు పాల్గొన్నారు

సరస్వతి దేవి అలంకరణలో
వాసవి మాత...

నాగర్ కర్నూల్, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ)



జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఏడవ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి మూల విరాట్ ను సరస్వతి దేవి రూపంలో అలంకరించారు ఈ సందర్భంగా విశేష అభిషేక కార్యక్రమానికి పలువురు దంపతులు హాజరుకాగా వారిని ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం సామూహిక పూజా కార్యక్రమంలో గణపతి సుబ్రహ్మణ్యం దుర్గ హోమాలతో పాటు లఘు పూర్ణాహుతి మహా నీరాజనం సమర్పించారు అనంతరం లక్ష్మీనర సింహస్వామి ఉపాసకులు సోమిశెట్టి నాగ రాజు స్వామి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో ప్రవచనం నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు భవిష్యత్తు తరాలకు పండగల విశిష్టతను వివరించాలని తెలిపారు. ప్రతి పండుగకు ఒక చరిత్ర ఉందని వాటిని ఆధారంగా చేసుకొని పండుగలు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు సాయంకాలం సామూహిక కుంకుమార్చన పల్లకి సేవ నిర్వహించిన అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి సరస్వతి మాత అండాలు మాత ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు సందర్భంగా పట్టణ అధ్యక్షుడు హరిబాబు ఆలయ అధ్యక్షుడు అంజయ్య లు మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి వడి బియ్యం సమర్పించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు



విభలాపురంలో మానసిక వికలాంగుడి
అనుమానాస్పద మృతి

దివ్యాంగుల చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్

సూర్యాపేట జిల్లా (మోతె, అక్టోబర్ 17 విశాల తెలంగాణ)

మోతె మండలం విభలాపురం గ్రామంలో మానసిక వికలాంగుడైన యువకుడి అనుమానాస్పద మృతి కలకలం రేపింది. ఘటన వివరాలు: పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 15.10.2026 రాత్రి శ్రీరామ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహం వద్ద అన్నదానం నిర్వహించారు. మరుసటి రోజు 16.10.2026 ఉదయం 11:30 గంటలకు విగ్రహం వద్ద టెంట్ హౌస్ గిన్నెలు కడుగుతున్న క్రమంలో విభలాపురానికి చెందిన నిమ్మల శ్రీకాంత్ (28, రజక, మానసిక వికలాంగుడు)కు, అదే గ్రామానికి చెందిన పనస శ్రీనివాస్, పనస శ్రీలతలకు మధ్య వాగ్వాదం జరిగింది.ఈ క్రమంలో పనస శ్రీలత కర్రతో శ్రీకాంత్ తల, చెవిపై బలంగా కొట్టగా, శ్రీనివాస్ చేతులతో దాడి చేసినట్లు సమాచారం. దాడిలో శ్రీకాంత్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి.అనంతరం శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో శ్రీకాంత్ కు ఇంట్లోనే ఫిట్స్ వచ్చి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మునగాల సీఐ ప్రతాప్ లింగం, మోతె ఎస్సై లచ్చిరెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి ప్రశాంతంగా ఉందని, కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై తెలిపారు.ఏ సెక్షన్ల కింద కేసు?: సాధారణంగా ఇలాంటి ఘటనల్లో పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) సెక్షన్ 103(1) – హత్య, 105 – నరహత్య, 115(2), 118 – గాయపరచడం కింద కేసు నమోదు చేస్తారు.అయితే మృతుడు మానసిక వికలాంగుడు కావడంతో దీనితో పాటు దివ్యాంగుల హక్కుల చట్టం – 2016 కూడా వర్తిస్తుందని బి.వి.హెచ్

పి.ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఆర్.పి.డబ్ల్యు.డి యాక్ట్ సెక్షన్ 3, 6, 7, 8, 12 – దివ్యాంగుడికి రక్షణ కల్పించాలి.ఆర్.పి.డబ్ల్యు.డి యాక్ట్ సెక్షన్ 92(ఏ)(బి)(ఈ) ప్రకారం – దివ్యాంగుడిపై దాడి చేస్తే 6 నెలల నుండి 5 ఏళ్ల వరకు జైలు ం జరిమానా.ఇది బి.ఎన్.ఎస్ సెక్షన్లకు అదనంగా వర్తిస్తుంది.పోస్టుమార్టం రిపోర్టులో తలకు తగిలిన గాయమే మృతికి కారణమని తేలితే బి.ఎన్.ఎస్ 103/105 కింద కేసు బలపడుతుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.బీవీహెచ్పిఎస్ డిమాండ్: ఈ ఘటనపై బీవీహెచ్పిఎస్ మండల అధ్యక్షులు జిల్లపల్లి శివకృష్ణ స్పందిస్తూ, “మానసిక వికలాంగుడైన శ్రీకాంత్ పై దాడి చేయడం దారుణం. పోలీసులు కేవలం సాధారణ సెక్షన్లే కాకుండా దివ్యాంగుల చట్టం సెక్షన్ 92 కింద కూడా కేసు నమోదు చేసి, నిందితులను వెంటనే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం, ప్రభుత్వ పరిహారం ఇప్పించాలి అని డిమాండ్ చేశారు.

అమీన్‌పూర్ లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

అమీన్‌పూర్ అక్టోబర్ 17 ((విశాల తెలంగాణ ప్రతినిధి)

శ్రీ కాలరాత్రి దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్అమీన్‌పూర్: దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని కిష్టారెడ్డిపేట, దుర్గానగర్, మల్లారెడ్డి, మంజీరా, భవానీపురం, జయలక్ష్మినగర్ కాలనీల్లో నిర్వహించిన దుర్గామాత పూజల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. శ్రీ కాలరాత్రి దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్న బీసీ చైతన్య పాదయాత్రకు జననీరాజనం
విజయవంతంగా 30 రోజులు పూర్తి..



అడుగడుగునా ప్రజల అండదండలు


పెద్దకొత్తపల్లి టు కొల్లాపూర్ పాదయాత్రలో అశేష ప్రజానీకం పాల్గొని సంఘీభావం

నాగర్ కర్నూల్, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ)

బీసీలలో చైతన్యం నింపుతూ, బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ చైతన్య పాదయాత్ర విజయవంతంగా 30 రోజులు పూర్తి చేసుకుంది. శనివారం పెద్దకొత్తపల్లి నుంచి కొల్లాపూర్ వరకు సాగిన పాదయాత్రకు వివిధ గ్రామాల ప్రజలు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజల నుంచి లభించిన అపూర్వ స్పందన పాదయాత్రకు మరింత ఉత్సాహాన్ని నింపింది.

అడుగడుగునా జననీరాజనం

పాదయాత్ర సాగిన మార్గంలో ప్రజలు తీన్మార్ మల్లన్నకు స్వాగతం పలుకుతూ తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ముఖ్యంగా బీసీ వర్గాలకు చెందిన ప్రజలు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు పాదయాత్రలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. నాయకుడితో కలిసి అడుగులో అడుగు వేస్తూ, పాదయాత్రలో మమేకమవుతూ ముందుకు సాగారు. ప్రజల



ఉత్సాహం, కార్యకర్తల కదలికలు, బీసీ సంఘాల భాగస్వామ్యంతో పాదయాత్ర మార్గం సందడిగా మారింది.

బీసీల హక్కుల సాధనే లక్ష్యంగా చైతన్య యాత్ర

సమాజంలో బీసీలకు సముచిత గుర్తింపు, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం, అభివృద్ధిలో సమాన అవకాశాల ప్రాధాన్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇటువంటి చైతన్య కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి. బీసీ వర్గాల సమస్యలను ప్రజా చర్చలోకి తీసుకురావడం, హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలనే సందేశాన్ని ప్రజల్లో విస్తరించడం పాదయాత్ర ప్రధాన ఉద్దేశంగా నిలుస్తోంది.

ప్రజల భాగస్వామ్యంతో ముందుకు..

30 రోజులుగా సాగుతున్న ఈ పాదయాత్రకు వివిధ ప్రాంతాల్లో లభిస్తున్న ప్రజా స్పందన బీసీ చైతన్య ఉద్యమానికి ప్రాధాన్యం పెరుగుతున్నదనే సంకేతాన్ని ఇస్తోంది. పెద్దకొత్తపల్లి నుంచి కొల్లాపూర్ వరకు సాగిన శనివారం నాటి పాదయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును చాటారు. నాయకులు, కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు సైతం పాదయాత్రలో భాగస్వాములు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఐక్యతతోనే హక్కుల సాధన

బీసీ వర్గాల ఐక్యత, రాజకీయ చైతన్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పాదయాత్రలు వేదికగా నిలుస్తున్నాయి. ప్రజల నుంచి లభిస్తున్న స్పందనతో ఉత్సాహంగా సాగిన తీన్మార్ మల్లన్న బీసీ చైతన్య పాదయాత్ర 30 రోజుల మైలురాయిని చేరుకుంది. పెద్దకొత్తపల్లి నుంచి కొల్లాపూర్ వరకు సాగిన యాత్ర విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉత్సాహం కనిపించింది.



ఆధార్ కార్డుల్లో రాష్ట్రం పేరు మార్పునకు చర్యలు

ఆధార్ కార్డుల్లో రాష్ట్రం పేరును 'ఆంధ్రప్రదేశ్' నుంచి 'తెలంగాణ'గా సవరించేందుకు 60 రోజుల గడువు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జోగులాంబ గద్వాల, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ)



ఆధార్ కార్డుల చిరునామాలో రాష్ట్రం పేరును 'ఆంధ్రప్రదేశ్' నుంచి 'తెలంగాణ'గా సవరించేందుకు ప్రతిపాదిత ప్రక్రియ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ, భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ సమన్వయంతో ఈ సవరణ ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని ఖమ్మం మినహా మిగిలిన తొమ్మిది జిల్లాలకు చెందిన ప్రభావిత నివాసితుల ఆధార్ చిరునామాల్లో రాష్ట్రం పేరును సవరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ ప్రక్రియలో భాగంగా, ప్రజలకు పబ్లిక్ నోటీసు జారీ చేసిన తేదీ నుంచి 60 రోజుల పాటు స్వచ్ఛందంగా చిరునామా సవరణ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.కాబట్టి, సంబంధిత నివాసితులు తమ ఆధార్ కార్డుల్లోని చిరునామా వివరాలను పరిశీలించుకుని, రాష్ట్రం పేరు 'ఆంధ్రప్రదేశ్'గా ఉంటే నిర్దేశించిన గడువులోగా 'తెలంగాణ'గా సవరించుకోవాలని సూచించారు.60 రోజుల గడువు ముగిసిన తర్వాత కూడా స్వచ్ఛందంగా సవరణ చేసుకోని వారి ఆధార్ చిరునామాల్లో రాష్ట్రం పేరును 'తెలంగాణ'గా ఖ×ణూ× స్వయంచాలకంగా సవరించే ప్రక్రియ చేపడుతుందని తెలిపారు.ఈ మార్పు రాష్ట్రం పేరు వరకు మాత్రమే పరిమితమవుతుందని వివరించారు.అలాగే, సంబంధిత ప్రాంతాల పిన్‌కోడ్‌ల వివరాల్లో ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు జిల్లా అధికారులు పరిశీలన చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ ఆధార్ చిరునామా వివరాలను ముందుగానే తనిఖీ చేసుకుని, అవసరమైన సవరణలు చేసుకునేందుకు 60 రోజుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

జనాభా గణన రెండో దశపై రెండు రోజుల శిక్షణ పూర్తి

మహబూబ్ నగర్, అక్టోబర్ 17(విశాల తెలంగాణ ప్రతినిధి):

జిల్లాలో చేపట్టనున్న జనాభా గణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించేందుకు ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించిన రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది.అక్టోబర్ 16, 17 తేదీల్లో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి ఖుష్బూ గుప్తా సమక్షంలో ప్రారంభమైంది. హైదరాబాద్ నుంచి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ భారతి హోలీకేరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెండో రోజు శిక్షణలో భాగంగా హైదరాబాద్ నుంచి వచ్చిన శిక్షకులు ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు జనాభా గణన రెండో దశలో చేపట్టాల్సిన పనులు, అనుసరించాల్సిన విధానాలు, సాంకేతిక అంశాలపై వివరించారు. ముఖ్యంగా ప్రాక్టికల్ సెషన్ల ద్వారా జనాభా గణన నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలను క్షుణ్ణంగా వివరించి, అధికారులకు ఆచరణాత్మక శిక్షణ అందించారు. శిక్షణలో పాల్గొన్న అధికారుల సందేహాలను నివృత్తి చేసి, విధుల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెన్సస్ అధికారి బి. నర్సింలు, జిల్లా అదనపు సెన్సస్ అధికారి పి. శ్రీనివాస్, గణాంక శాఖ మాజీ డైరెక్టర్,కన్సల్టెంట్ దయానందం,శిక్షకులు శివరామకృష్ణ, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు



సుస్థిర ప్యాకేజింగ్‌పై టీజీ-ప్యాక్‌కాన్‌లో చర్చలు

హైదరాబాద్, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ) :

ప్యాకేజింగ్ రంగంలో సుస్థిరత, ఆవిష్కరణలు, రీసైక్లింగ్, ఆటోమేషన్, ఎగుమతి పోటీతత్వాన్ని పెంపొందించడంపై సీఐఐ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన టీజీ-ప్యాక్‌కాన్ 2026లో చర్చించారు. సీఐఐ తెలంగాణ చైర్మన్ ఎం.గౌతమ్ రెడ్డి, టీజీ-ప్యాక్‌కాన్ చైర్మన్, ఎక్సోబ్లిస్ ఇండియా సీఎండీ ఏవీపీఎస్ చక్రవర్తి, ఏపీఈడీఏ ప్రాంతీయ అధిపతి ఆర్.పి.నాయుడు, సీడీఎస్‌సీఓ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్(ఇండియా) డా.నరేంద్రన్, సీఐఐ తెలంగాణ వైస్ చైర్మన్ గౌరవ్ మహేశ్వరి పాల్గొని పర్యావరణహిత ప్యాకేజింగ్, ఔషధ నాణ్యత, ఆహార భద్రత, ప్రపంచ మార్కెట్లకు అనుగుణమైన ప్రమాణాల ఆవశ్యకతను వివరించారు. సుస్థిర పదార్థాలు, వలయాకార ఆర్థిక వ్యవస్థ, నియంత్రణ ప్రమాణాలు, డిజిటల్ సరఫరా గొలుసులపై సదస్సులో చర్చలు జరిగాయి.




రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు ఇవ్వాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ

మహబూబ్ నగర్ 17 (విశాల తెలంగాణ)

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రేషన్ షాప్ లో 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన చేశారు. అనంతరం జిల్లా పౌర సరఫరాల అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో పేదలు, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ క్రమంలో దసరా, దీపావళి పండగల సందర్భంగా రేషన్ దుకాణాల ద్వారా బియ్యం తో పాటు 14 రకాల నిత్యవసర సరుకులు చక్కెర, గోధుమలు, పప్పు, చింతపండు, ఉల్లిగడ్డలు,మంచి నూనెపాకెట్లు రేషన్ షాపుల ద్వారా సబ్సిడీపై పంపిణీ చేయాలని అన్నారు.మహిళల ఆరోగ్యం పిల్లల పోషకాహారం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.కేరళ తమిళనాడు రాష్ట్రాలలో రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నారని వివరించారు.అదే తరహాలో రాష్ట్రంలోనూ నిత్యావసర సరుకులు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు సుశీల ఎల్లమ్మ లలిత అంజమ్మ తదితరులు పాల్గొన్నారు



పోలం-బాట లో రైతుల పంట పోలాలను పరిశీలించిన సి.ఈ. బాలస్వామి.

నారాయణపేట, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ)

నారాయణపేట జిల్లా సర్కిల్ పరిధిలోని మక్తల్ మండలం దాసర్ దొడ్డి గ్రామంలో పోలం- బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మధ్యాహ్నం వరి పంట పండిస్తున్న రైతుల దగ్గర కి పోయి రైతులు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎలా అందుతుందని రైతుల దగరకి స్వయంగా వెళ్లి చీఫ్ ఇంజనీర్ రూరల్ జోన్ బాలస్వామి రైతులనడిగి తెలుసుకున్నారు. వేసవి కాలంలో మాదిరిగా ఎండలు మండుతున్న వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ అందుతుందని రైతులు చెప్పారు. కానీ అదనంగా రెండు గంటల విద్యుత్ సమయాన్ని పొడిగించినట్లయితే తమ పంట పొలాలు చేతి కోస్తా యన్నారు. 10 రోజులకు తమ పంటలు కోతకు వస్తాయని అధికారుల ముందు రైతులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సర్కిల్ సూపరింటెండ్ ఇంజనీర్ నవీన్ కుమార్, ఆపరేషన్ డీ.ఈ. శ్రీనివాస్, ఏ.డి. విజయ భాస్కర్, ఏఈ. వెంకటేష్, తదితరులు ఉన్నారు.





బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు నిషీధర్ రెడ్డి

పరకాల విశాల తెలంగాణ అక్టోబర్ 17 :

కరీంనగర్ మహానగరంలోని ప్రసిద్ధ శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషీధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.? ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి నిషీధర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ?ఈ కార్యక్రమంలో ఏకు రవికుమార్, నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి దేవేందర్, ఏరబాటి శివకృష్ణ, ఆసాల నర్సింగరావు, పున్నం ప్రవీణ్, మొట్ట శ్రీనివాస్, మేడిపల్లి రామ్ చరణ్, అల్లం జగదీష్, అల్లం అజయ్, ఏనుగుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

విశాల తెలంగాణ - హైదరాబాద్



సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజలకు, ప్రత్యేకించి ఆడబిడ్డలకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక, ప్రకృతి, ఆడబిడ్డల ఆరాధనకు బతుకమ్మ పండగ నిలువెత్తు నిదర్శనమని అన్నారు.ప్రకృతి, పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు మన తెలంగాణ అని చెప్పారు. తీరొక్క పూలతో చేసిన, ఘనమైన బతుకమ్మలతో ఆడ బిడ్డలందరూ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.ఈ పూల పండుగ ప్రతి ఇంటా ఆనందాల పూలవాన కురిపించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని, తెలంగాణ సంస్కృతి వైభవం తరతరాల పాటు నిలవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజల సాంస్కృతిక వైభవం, మహిళల ఐక్యతను చాటి చెప్పడంతో పాటు, అనేక సామాజిక అంశాలతో నిండి ఉందన్నారు. రాష్ట్ర మంతా బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం హర్షణీయమని అన్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం అందజేస్తూ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

సాయి భవాని కాలనీలో దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర

కాలనీలో భక్తిశ్రద్ధలతో దుర్గామాత పూజలు.. పాల్గొన్న కాలనీవాసులు, భక్తులు

నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (విశాల తెలంగాణ)

నాగర్ కర్నూల్ పట్టణంలోని సాయి భవాని కాలనీ హౌసింగ్ బోర్డులో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ తీగల సునీంద్ర దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమానికి ఆరో వార్డు శ్రీనివాసులు కూడా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో భక్తి వాతావరణం నెలకొంది. దుర్గామాత అమ్మవారి దర్శనం కోసం కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దసరా, దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి పూజలు, ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు కాలనీవాసుల మధ్య ఐక్యత, సోదరభావాన్ని చాటుతున్నాయి. భక్తుల భాగస్వామ్యంతో కాలనీలో ఉత్సవ వాతావరణం నెలకొంది.



నాట్కో ట్రస్ట్ అంగన్‌వాడీ టీచర్ మేకల పుష్ప ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా చదువుల బతుకమ్మ సంబరాలు.. మహిళల కోలాహలం!

నాగార్జున సాగర్, 17అక్టోబర్, విశాల తెలంగాణ

నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం యల్లాపురం గ్రామంలో చదువుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. నాట్కో ట్రస్ట్ అంగన్‌వాడీ టీచర్ మేకల పుష్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రావులపాటి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చదువుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావులపాటి రాజు ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఉప సర్పంచ్ అంగోతు నగేష్, మాజీ సర్పంచ్ పురుషోత్తం పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రావులపాటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు కట్టేబోయిన గంగరాజు, వలందాస్ లావణ్య సూపర్వైజర్ మేడం, పిఎస్సి మెగా పత్తు ఐశ్వర్య,పి ఎస్ సి శిల్పారామావత్, పి ఎస్ టి మెగావత్ అనిత, కొర్ర నత్తి సర్పంచ్,అంగన్‌వాడీ టీచర్ నల్లబోతు ఎల్లమ్మ, అంగన్‌వాడీ ఆయా పాల్వాయి పద్మమ్మతో పాటు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్ మేకల పుష్ప నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన చదువుల బతుకమ్మ సంబరాలు గ్రామంలో పండుగ శోభను నింపాయి.



18 ఆదివారం అక్టోబర్ 2026

విశాల తెలంగాణ
తెలుగు దినపత్రిక

మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి...

ప్రభుత్వం ఆత్మీయ భరోసా ద్వారా రూ.12,000 అందించాలి

మహాలక్ష్మి ద్వారా మహిళలకు నెలకు రూ.2,500 పంపిణీ చేయాలి

విద్యార్థినులకు ల్యాప్ టాప్, స్కూటీలను తక్షణమే ఇవ్వాలి

ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి



కారేపల్లి,అక్టోబర్ 17 (విశాల తెలంగాణ) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మహిళా డిక్లరేషన్ పేరుతో మహిళలకు అనేక హామీలు ఇచ్చిందని,అయితే వాటిలో చాలా వరకు ఇప్పటికీ అమలుకు నోచుకో లేదని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి విమర్శించారు.శనివారం మండల కేంద్రమైన కారేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదని అన్నారు. అలాగే మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని చెప్పినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఇప్పటికీ అధిక వడ్డీలకు అప్పులు తీసుకునే పరిస్థితి కొనసాగు తోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థినులకు ల్యాప్ టాప్ లు,స్కూటీలు అందిస్తామ ని ప్రకటించిన ప్రభుత్వం ఆ విషయంపై కూడా చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మహిళలను లక్షాధికారులుగా చేస్తామని చెప్పి,మహిళా సంఘాల కు తగిన ఆర్థిక సహాయం అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నా రని ఆరోపించారు.కల్యాణ లక్ష్మి,తులం బంగారం వంటి హామీల అమలుపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహిళా డిక్లరేషన్ లో ప్రకటించిన పథకాల అమలకు అవసరమైన నిధులను రాష్ట్ర బడ్జెట్ లో కేటాయించకుం డా హామీలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇప్పటికైనా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల ఐద్వా సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పక్షాన పోరాడుతా....!

నల్గొండ ,ఖమ్మం ,వరంగల్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి కోర్ర శరత్ నాయక్


సూర్యపేట ప్రతినిధి (విశాల తెలంగాణ) అక్టోబర్17.

మూడు జిల్లాలో నాలుగైదు లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వారి పక్షాన పోరాడుతానని నల్గొండ, వరంగల్, ఖమ్మం స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఏ ప్రభుత్వం అయితే నీళ్లు ,నిధులు, నియమాకాల కోసం ఏర్పడిన తెలంగాణ ఇంతవరకు వాటిని అమలు చేయలేదన్నారు. అందుకోసమే గతంలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలిచినవారు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేకపోయారన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదివిన విద్యార్థులతో శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్పెషల్ చాయ్ హోటల్లో కలుసుకొని చర్చించామన్నారు. నన్ను గెలిపిస్తే విద్యార్థుల గొంతుక కోసం చట్ట సభల్లో ప్రభుత్వాలను నిలదీస్తానని అన్నారు. గతంలో ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, నాకు ఓట్లేసి గెలిపిస్తే విద్యార్థుల కోసం నిరంతరం పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ వెంకటేష్ నాయక్, గూగులోతు సురేష్, పెరుగు సరేష్, గంజికుంట్ల గోపీనాథ్, పెరుగు లింగయ్య, పెరుగు మధు, హలవత్ రాకేష్, బానోత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- పెద్దేముల్ ఎఫ్ ఎస్ సి ఎస్ (రైతు సేవా సహకార సంఘం) చైర్మన్ ఎల్లారెడ్డి , వైస్ చైర్మన్ శ్రీనివాస్ తో పాటు నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం

తాండూరు, అక్టోబర్ 17(విశాల తెలంగాణా) :

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్దేముల్ ఎఫ్ ఎస్ సి ఎస్ (రైతు సేవా సహకార సంఘం) చైర్మన్ ఎల్లారెడ్డి , వైస్ చైర్మన్ శ్రీనివాస్ తో పాటు పాలకవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు పాలకవర్గ సభ్యులు నిరంతరం కృషి చేయాలని కోరారు. రైతుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం మనందరి ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, రైతులకు అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీసీసీ అధ్యక్షులు ధార సింగ్, పి ఎ సి ఎస్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, మల్కాపూర్ జనార్దన్ రెడ్డి, కోటపల్లి మార్కెట్ ఛైర్పర్సన్ అనితా రమేష్, వైస్ ఛైర్పర్సన్ మధులత శ్రీనివాస్ చారి , నాయకులు శోభరాణి, కారణం పురుషోత్తం రావు, గాజీ పుర్ నారాయణ రెడ్డి, ఉత్తమ్ చెండ్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పైలెట్ రోహిత్ రెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఖబడ్దార్...

- వ్యక్తిగత దూషణలు సహించేది లేదు

- ఫేక్ నోటీసుల ప్రచారంపై తాండూర్ డీఎస్పీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

తాండూరు, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నోటీసులు ఇచ్చిందంటూ నకిలీ నోటీసును సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఫేక్ నోటీసును వైరల్ చేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం తాండూర్ డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పైలెట్ రోహిత్ రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేశారంటూ అసత్యాలను ప్రచారం చేస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఐ ఎన్ సి , బి ఆర్ ఎస్ , బీజేపీ , బీఎస్ పి , 'తాండూర్ గుసగుస' పేర్లతో వాట్సాప్ గ్రూపులు, ఛానెళ్లు ఏర్పాటు చేసి, బీఆర్ఎస్ పార్టీతో పాటు పైలెట్ రోహిత్ రెడ్డిపై అసభ్య పదజాలంతో దూషిస్తూ వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.తాండూర్‌కు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను సైతం గ్రూపుల్లో చేర్చి, నకిలీ వివరాలతో కూడిన సిమ్ లు వాడుతూ, వాట్సాప్ లో కావాలనే తప్పుడు పోస్టులు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. ప్రొఫైల్ ఫొటోలు లేకుండా, ఏఐతో రూపొందించిన చిత్రాలు ఉపయోగిస్తూ అసత్య ప్రచారం చేస్తున్న ఖాతాల వెనుక ఎవరున్నారో పోలీసులు గుర్తించాలని కోరారు.రాజకీయంగా విమర్శలు చేయడం వేరు, నకిలీ పత్రాలు సృష్టించి వ్యక్తిగత దూషణలకు దిగడం వేరని నాయకులు అన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రశాంతంగా ఉన్న తాండూర్ వాతావరణాన్ని చెడగొట్టి, పార్టీల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించారు. ఇలాంటి వ్యవహారాల వల్ల కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తుందనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గమనించాలని సూచించారు.తాండూర్ డీఎస్పీ వెంటనే స్పందించి, నకిలీ నోటీసు ప్రచారం, అభ్యంతరకర పోస్టులు, సంబంధిత వాట్సాప్ గ్రూపులు, ఛానెళ్లపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. చట్టవిరుద్ధమైన కంటెంట్ ఉన్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు నరేందర్ గౌడ్, సిద్రాల శ్రీనివాస్, వీరేందర్ రెడ్డి, ఇర్షాద్, సంతోష్ గౌడ్, వెంకటేష్ చారి, జావీద్,సురేష్ నాయక్, ఇజాజ్, రుద్రూ పటేల్, కరుణాకర్ పటేల్, మహేష్ రెడ్డి, దత్తు, సీనియర్ నాయకులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డి ఎస్ పి పిర్యాదు చేస్తున్న బిఆర్ ఎస్ నాయకులు

హాలియాలో చెత్త వేస్తే జరిమానా.. స్వచ్ఛ పట్టణ నిర్మాణానికి ప్రజలు సహకరించాలి

రోడ్లపై చెత్త వేయొద్దు.. జరిమానాలు విధించడం మున్సిపాలిటీ ఉద్దేశం కాదు: కమిషనర్ కే. రవీందర్ రెడ్డి

నాగార్జునసాగర్ : అక్టోబర్, 17, విశాల తెలంగాణ

హాలియా: పట్టణంలో పారిశుధ్యాన్ని కాపాడేందుకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని హాలియా మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి కోరారు. ప్రతి ఇంటి నుంచి, దుకాణాల నుంచి ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి చెత్తగా వేర్వేరుగా విభజించి మున్సిపల్ చెత్త సేకరణ వాహనానికి మాత్రమే అందించాలని సూచించారు.హాలియా పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణదారులు తమ దుకాణాల్లోని వ్యర్థాలను రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో పడవేయకూడదని స్పష్టం చేశారు. చెత్తను రోడ్లపై వేయడం వల్ల పట్టణ పరిశుభ్రత దెబ్బతినడంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు.ఈ క్రమంలో సాగర్ రోడ్డులోని కళ్యాణి డ్రెస్సెస్ దుకాణం వారు చెత్తను రోడ్డుపై పడవేయడంతో నిబంధనల ప్రకారం రూ.1,000 జరిమానా విధించినట్లు వెల్లడించారు. ఇకపై ఎవరైనా రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జరిమానాలు విధించడం మున్సిపాలిటీ ఉద్దేశం కాదు

ప్రజలు స్వచ్ఛందంగా పారిశుధ్య నిబంధనలు పాటించి, జరిమానాలు విధించాల్సిన పరిస్థితి రాకుండా సహకరించాలని కమిషనర్ కోరారు. హాలియా ప్రధాన రహదారులపై చెత్త వేయకుండా, తడి, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనానికి అందించాలని సూచించారు.పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడం మున్సిపాలిటీతో పాటు ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. జరిమానాలు విధించాల్సిన అవసరం లేని స్వచ్ఛ హాలియా మున్సిపాలిటీగా పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.





వేములపల్లి నూతన ఎస్ఐగా వీ.సురేష్ రెడ్డి బాధ్యతల స్వీకరన

వేములపల్లి,అక్టోబర్ 17(విశాల తెలంగాణ)

నల్గొండ జిల్లాలో పలు ఎస్ఐ ల బదిలీలలో భాగంగా వేములపల్లి ఎస్ఐగా వీ.సురేష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ చేశారు.ఈ సందర్భంగ నూతన ఎస్ఐ సురేష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజల సహకారంతో శాంతి భద్రతలు కాపాడటంలో అనునిత్యం ముందుంటానని అన్నారు.



చేగుంటలో భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన

చేగుంట, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ

దేవిశరన్నవరాత్రుల వేడుకలు చేగుంటలో భక్తిభావాన్ని నింపాయి. చేగుంట మండల కేంద్రంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కుంకుమార్చనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గౌరమ్మను పసుపు, కుంకుమలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి నామస్మరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ... ముత్తయిదువులు పసుపు, కుంకుమ, గంధం ధరించడం శుభప్రదమని, కుటుంబానికి శుభం, సౌభాగ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం మహిళల్లో భక్తితో పాటు ఐక్యతను చాటిందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి మేలు చేస్తాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



రైతు సంఘం పోరాట ఫలితమే కరువు మండలంగా కామేపల్లి

అఖిల భారత రైతు సంఘం మహాసభల ప్రచారం ప్రారంభం లో రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ

కామేపల్లి,అక్టోబర్ 17 (విశాల తెలంగాణ) :

తెలంగాణ రైతు సంఘం పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కామేపల్లి మండలంను కరువు ప్రాంతంగా ప్రకటించిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ అన్నారు.శనివారం కామేపల్లి మండలం పిజరమండుగు,బీకుల తండా గ్రామాల్లో అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నిర్వహించిన ప్రచార ప్రారంభం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..కామేపల్లి మండలంలో ఉన్న అన్ని చెరువులు,కుంటల క్రింద ఉన్న సాగు భూముల్లో వరి పంట కేవలం ఒక్క చెరువు ఆయకట్టు లోనే సాగు అయింది అని,పత్తి పంట కూడా సకాలంలో వర్షాలు కురవక పోవడంతో దిగుబడులు తక్కువ వస్తున్నాయి అని ఆయన అన్నారు.మరోవైపు ఎండలు పెరిగి పత్తి కాటా కూడా రావడం లేదు అని ఈ నేపథ్యంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద పలు మార్లు ధర్నా నిర్వహించి, జిల్లా అధికారులకు వినతి పత్రాలు సమర్పించన్నట్లు తెలిపారు.రైతులను ఆదుకోవాలని చెసిన కృషి ఫలితంగా కామేపల్లి మండలం కరువు మండలాల జాబితాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అని అన్నారు.ఎకరాకు ఇరవై ఐదు వేల రూపాయలు పరిహారం రైతులకు అందించాలి అని డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి అని తెలిపారు.మహాసభలు జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సినీయర్ నాయకులు ఇంజం నాగభూషణం,కిన్నెర, రామచంద్రయ్య,కాటనేని కృష్ణమూర్తి,ఇంజం వెంకటేశ్వరరావు, సత్యనారాయణ,కాటినేని వెంకటేశ్వరరావు,ఏపూరి సురేష్,తదితరులు పాల్గొన్నారు.




దుర్గమ్మ సన్నిధిలో రోహిత్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

తాండూరు, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో తాండూరు మాజీ రోహిత్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెళ్లి రోజు సందర్భంగా తాండూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ పైలెట్ రోహిత్ రెడ్డి,సతీమణి ఆర్తి రెడ్డితో కలిసి విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కనక దుర్గ మాత ఆలయంలో రోహిత్ రెడ్డి దంపతులు



దుర్గమ్మ సన్నిధిలో రోహిత్ రెడ్డి దంపతులు



మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఉప్పు నగేశ్ బాధ్యతల స్వీకరణ.

మిర్యాలగూడ అక్టోబర్ 17 (విశాల తెలంగాణ ప్రతినిధి):

మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్స్పెక్టర్ గా ఉప్పు నగేశ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎం. లక్ష్మయ్య నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ ఉప్పు నగేశ్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.మహిళలు, బాలల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఇసుక అక్రమ రవాణా, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపడతానన్నారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ఉప్పు నగేశ్ కోరారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ నగేష్ కు ఎస్ఐ లక్ష్మయ్య స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సైగా బాధ్యతలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు



మద్దులపల్లిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

పూల పండుగకు పులకించిన మద్దులపల్లి గ్రామం

ఆటపాటలతో మార్మోగిన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణం..

సంబరాలలో ఉత్సాహంగా భారీగా పాల్గొన్న మహిళలు

తెలంగాణ సంస్కృతి,సాంప్రదా యాలకు ప్రతీక బతుకమ్మ

మద్దులపల్లి సర్పంచ్ పడిగ నాగమణి

కామేపల్లి,అక్టోబర్ 17 (విశాల తెలంగాణ) :

తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మద్దులపల్లి సర్పంచ్ పడిగ నాగమణి అన్నారు.శనివారం కామేపల్లి మండలం, మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో సర్పంచ్ పడిగ నాగమణి,ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి విక్రమ్ ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా,అంగరంగ వైభ వంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో ఆమె పాల్గొని పాట లు పాడుతూ,ఆట పాటలతో సందడి చేశారు.ఈ సందర్భం గా సర్పంచ్ నాగమణి మహిళలకు బతుకమ్మ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ.. ఆడబిడ్డల ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పే ఆటపాటల సాంస్కృతిక వైభవమే బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు.పువ్వులనే దేవతగా కొలుస్తూ,ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ పండుగ దేశంలోని సంప్రదాయ పండగలన్నింటిలో ప్రత్యేక మైనదని అన్నారు.తెలంగాణ జీవన విధానానికి,ఆడబిడ్డల ఆత్మగౌరవానికి,సామాజిక సంస్కృతికి అర్థం పడుతూ ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవితాల్లో అంతర్భాగంగా నిలిచిందని చెప్పుకోవచ్చు అన్నారు.ఆట పాటలతో వైభవంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలన్నారు.తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ ప్రత్యేకత అని చెప్పారు.సామాజిక జీవన విధానం,ఐక్యతకు ఈ పండుగ నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవితాల్లో భాగమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి విక్రమ్, మహిళలు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు,గ్రామ పెద్దలు సామ మోహన్ రెడ్డి,కాట్రాల రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ ప్రతినిధి):

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీలో భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాడపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా యన్. ధర్మ బాధ్యతల స్వీకరణ.

మిర్యాలగూడ అక్టోబర్ 17 (విశాల తెలంగాణ ప్రతినిధి):



వాడపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్స్పెక్టర్ గా యన్. ధర్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన సైదులు నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ ధర్మ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.మహిళలు, బాలల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపడతానన్నారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ధర్మ కోరారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ ధర్మ కు ఎస్ఐ సైదులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడపల్లి ఎస్సైగా బాధ్యతలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

మాధవ్ నగర్ కాలనీలో ఘనంగా ఏడవ రోజు దేవీ నవరాత్రి పూజలు

రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ ప్రతినిధి):

శరన్నవరాత్రుల సందర్భంగా మాధవ్ నగర్ కాలనీలో ఏడవ రోజు పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు అమల గోపాల్ ముదిరాజ్ దంపతులు, అన్నపూర్ణ బుగ్గ రాములు దంపతులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణంతో భక్తిశ్రద్ధల నడుమ పూజలు జరిగాయి.ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షులు మునుకుంట్ల వెంకటరెడ్డి, కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్, లక్ష్మీబాయి, పవన్ కుమార్ ముదిరాజ్, బన్నీ ముదిరాజ్, భావేష్ కుమార్ మోగ్తాల విజయ్ కుమార్ గౌడ్ భాస్కర్ రావు శ్యామ్ అర్జున్ వంశీ యాదవ రెడ్డి మరియు భవానీలు శివాలయం టెంపుల్ ఓం నమశ్శివాయ టీం సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం అమల గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ... "దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం వల్ల ఇంట్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలుగుతాయి. చెడుపై మంచి సాధించే శక్తిని అమ్మవారు ప్రసాదిస్తుంది. నవరాత్రుల్లో అమ్మవారిని భక్తితో కొలిస్తే కోరిన కోర్కెలు నెరవేరడంతో పాటు కాలనీలో ఐకమత్యం, ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుంది" అని అన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది



రామ్‌నగర్ 'అభ్యుదయ యూత్' నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా చెవ్వగొని వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవం

కాలనీ అభివృద్ధికి యువత నడుం బిగించాలి: కమిటీ ప్రతినిధులు

?చౌటుప్పల్, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

చౌటుప్పల్ పట్టణ పరిధిలోని రామ్‌నగర్ కాలనీలో శనివారం 'అభ్యుదయ యూత్' నూతన కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. యూత్ గౌరవ సలహాదారులు చెరుకు అశోక్ గౌడ్, వర్కాల వెంకట్ కుమార్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు తూర్పునూరి బాబుగౌడ్ గార్ల పర్యవేక్షణలో జరిగిన కాలనీ యువజనుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు నూతన అధ్యక్షుడిగా చెవ్వగొని వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా మార్గం నరసింహ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా తూర్పునూరి లింగం స్వామి గౌడ్, కోశాధికారిగా వెంకటేష్ గౌడ్ ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శిగా తూర్పునూరి చిన్న మల్లేష్ గౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా వర్కాల జయరాం గౌడ్, సలహా కార్యదర్శిగా చెవ్వగొని రమేష్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా చెరుకు రాము గౌడ్, సాంస్కృతిక కార్యదర్శులుగా తూర్పునూరి సాయిలు గౌడ్, బాలగోని రాంప్రసాద్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు.కార్యవర్గ సభ్యులుగా తూర్పునూరి వెంకటేష్ గౌడ్, బెదరకోట వెంకటేష్, ఉష్కకముల శ్రీశైలం గౌడ్, బందారం శివగౌడ్, చెరుకు సాయి గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, ఓదరి రాకేష్ నియమితుల య్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చెవ్వగొని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... రామ్‌నగర్ కాలనీ సర్వతోముఖాభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ఐక్యతకు అభ్యుదయ యూత్ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కమిటీ ఎన్నికకు పూర్తి మద్దతు అందించిన కాలనీ పెద్దలకు, సీనియర్ యువజన సభ్యులకు, కాలనీ వాసులకు ఈ సందర్భంగా ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో కాలనీ పెద్దలు తూర్పునూరి పెద్ద మల్లేష్ గౌడ్, బాలగోని నరసింహ గౌడ్, తూర్పునూరి జంగయ్య గౌడ్, విశ్వరూపం చారి, చెవ్వగొని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



18 ఆదివారం అక్టోబర్ 2026

విశాల తెలంగాణ
తెలుగు దినపత్రిక

గౌడ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా బొంగు మనోజ్ గౌడ్

గీత కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయం.. యువత అభ్యున్నతికి బాటలు: నూతన సారథి పిలుపు



చౌటుప్పల్ అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

తెలంగాణ గౌడ యువజన సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని గల తంగడపల్లి గ్రామానికి చెందిన బొంగు మనోజ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ గట్టు నరేష్ గౌడ్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో గురుతర బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవిని హోదాగా కాకుండా, గౌడ సమాజానికి నిస్వార్థ సేవలందించే ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు.

గీత కార్మికుల సంక్షేమానికి నిరంతర పోరాటం

కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రమాద బీమా, పింఛన్లు, చెట్ల పన్ను రద్దు తదితర సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా గౌడ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వృత్తిదారుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు రాజీలేని పోరాటం సాగిస్తామని తేల్చిచెప్పారు.

గ్రామస్థాయి నుంచి కమిటీల బలోపేతం

జిల్లాలోని ప్రతి మండల, గ్రామ పరిధిలో గౌడ యువతను ఏకతాటిపైకి తెచ్చి నూతన కమిటీలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. యువతలో సామాజిక స్పృహను పెంపొందిస్తూ విద్యా, ఉపాధి, ఆర్థికాభివృద్ధి అవకాశాలపై మార్గదర్శనం చేస్తామన్నారు. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కంటే సమాజ హితమే పరమావధిగా జిల్లాలోని గౌడ సంఘాల పెద్దలు, ప్రజాసంఘాలు, యువజనుల సహకారంతో ఐక్యతను చాటుతామని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు, యువజన ప్రతినిధులు పాల్గొని మనోజ్ గౌడ్‌కు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.

చౌటుప్పల్ లయన్స్‌కు జిల్లా స్థాయి పురస్కారాల పంట





ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం

సేవా తత్పరతకు దక్కిన గుర్తింపు

చౌటుప్పల్, అక్టోబర్ 17 విశాలచౌటుప్పల్ లయన్స్‌కు జిల్లా స్థాయి పురస్కారాల పంట

ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం

సేవా తత్పరతకు దక్కిన గుర్తింపు

చౌటుప్పల్, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

అంతర్జాతీయ లయన్స్ సంస్థ (2025--26) జిల్లా స్థాయి వార్షిక పురస్కారాల్లో చౌటుప్పల్ లయన్స్ శాఖ ప్రతినిధులు తమ ప్రతిభను చాటారు. సమాజ హితమే ధ్యేయంగా స్థానికంగా చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించిన సంస్థ, పలువురు ప్రతినిధులను విశిష్ట పురస్కారాలతో నల్గొండ జిల్లాలో ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాలను అందజేశారు. ఉత్తమ మండల సారథి పురస్కారం పోలోజు శ్రీనివాసాచారి, సంస్థా విస్తరణ విశిష్ట పురస్కారందాచేపల్లి ప్రకాష్, విశిష్ట సేవాధ్యక్ష పురస్కారం: తిరందాసు జగన్నాథం (చౌటుప్పల్ శాఖ అధ్యక్షుడు) పురస్కార గ్రహీతలను ముఖ్య అతిథులు ఎండీ. అతార్ పాషా, చింతల ప్రభాకర్ రెడ్డిలతో పాటు పలువురు ప్రతినిధులు శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ సమాజ శ్రేయస్సు కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, అంతర్జాతీయ లయన్స్ సంస్థ (2025--26) జిల్లా స్థాయి వార్షిక పురస్కారాల్లో చౌటుప్పల్ లయన్స్ శాఖ ప్రతినిధులు తమ ప్రతిభను చాటారు. సమాజ హితమే ధ్యేయంగా స్థానికంగా చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించిన సంస్థ, పలువురు ప్రతినిధులను విశిష్ట పురస్కారాలతో ఘనంగా సత్కరించింది.?ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాలను అందజేశారు:?ఉత్తమ మండల సారథి పురస్కారం పోలోజు శ్రీనివాసాచారి,?సంస్థా విస్తరణ విశిష్ట పురస్కారం దాచేపల్లి ప్రకాష్,?విశిష్ట సేవాధ్యక్ష పురస్కారం తిరందాసు జగన్నాథం (చౌటుప్పల్ శాఖ అధ్యక్షులు)?పురస్కార గ్రహీతలను ముఖ్య అతిథులు ఎండీ. అతార్ పాషా, చింతల ప్రభాకర్ రెడ్డిలతో పాటు పలువురు ప్రతినిధులు శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ సమాజ శ్రేయస్సు కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

మునగాల ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ సందడి

ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

పూల పండుగకు స్వాగతం.. మునగాలలో బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతిని చాటిన బతుకమ్మ వేడుకలు

రంగురంగుల పూలతో బతుకమ్మలు.. మహిళా ఉద్యోగుల సందడి

సంప్రదాయాల పరిమళం.. ముందస్తు బతుకమ్మ వేడుకలు

మునగాల అక్టోబర్17(విశాల తెలంగాణ)

మునగాల: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శనివారం మునగాల మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇన్‌చార్జి ఎంపీడీవో నరేష్, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో సీఈఓ మహాలక్ష్మి, ఏఈ వసంత, ఏపీవో శైలజ, ఏఈఓ నాగలక్ష్మి, ఏఈ నాగరత్నమ్మతో పాటు మండల కార్యదర్శులు జ్యోతి, అనిత, కవిత, అక్షిత, రజిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి! ఏ సిడిపిఓ రోజా రాణి,

మరిపెడ, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

అర్హులైన గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ సెక్టార్ ఏసి డిపిఓ రోజా రాణి అన్నారు. శనివారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బ్యాంకు కాలనీ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు, దసరా పండుగ సెలవులలో టి హెచ్ ఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ! పౌష్టికాహారం తోనే గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలుఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడి కేంద్రాలు చిన్న పిల్లలకు పునాది లాంటివన్నారు. అంగనవాడి టీచర్లు ఆయాలుసమయపాలన పాటిస్తూ! ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి అన్నారు.ఈకార్యక్రమంలో బ్యాంకు కాలనీ అంగన్వాడీ టీచర్ కారంపూడి. శ్రీమతి, హెల్పర్ ఆర్ మాధవి, గర్భిణీలు బాలింతలుతదితరులు పాల్గొన్నారు.



ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు...

తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటలు, ఉపాధి కల్పనపై అధికారుల సమీక్ష

మునగాల, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించడానికి మండల ప్రత్యేక అధికారి సమక్షంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నీటి వనరులను పర్యవేక్షించాలని, ప్రజలందరికీ తాగునీరు అందేలా చూడాలని సమావేశంలో సూచించారు. నీటి వృథాను అరికట్టి పొదుపుగా వినియోగించడంతో పాటు విద్యుత్‌ను అవసరమైన మేరకే వాడుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని చర్చించారు. తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.వ్యవసాయ రంగంలో కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేయడంపై రైతులకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండించే మెట్ట పంటలను ప్రోత్సహించాలని, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచనలు అందించాలని చర్చించారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గిన సందర్భాల్లో కూలీలకు ఉపాధి కల్పించేందుకు వివిజి రాంజీ పథకం కింద అర్హులైన వారందరికీ పని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సమావేశంలో చర్చించారు. గ్రామాల్లో చేపట్టగల పనులను గుర్తించి, నీటి సంరక్షణకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను ముందుగానే గుర్తించి, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో, మండల తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి, మిషన్ భగీరథ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, వెటర్నరీ డాక్టర్, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏలు), పంచాయతీ కార్యదర్శులు, జీపీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో నేత్రపర్వంగా శరన్నవరాత్రోత్సవాలు

- శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

- శోభాయమానంగా చేనేత పట్టు వస్త్రాలంకరణ.. భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన, అన్నవితరణ

చౌటుప్పల్ అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో కొనసాగుతున్న 37వ వార్షిక శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవోపేతంగా, భక్తిప్రపత్తుల నడుమ జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు సకల శుభప్రదాయిని అయిన శ్రీ మహాలక్ష్మి దేవి దివ్య అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి కటాక్షించారు.?ఈ సందర్భంగా ప్రముఖ దాతలు గోశిక రవి – శ్రీలత దంపతుల సౌజన్యంతో విశేష చేనేత పట్టు వస్త్రాలతో అమ్మవారిని అత్యంత శోభాయమానంగా ముస్తాబు చేశారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల మధ్య మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో మార్మోగింది. మధ్యాహ్నం విచ్చేసిన వేలాది మంది భక్తులకు అన్నవితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.?ఈ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా చౌటుప్పల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ శ్రీ పెద్ది కృష్ణ విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు.?ఈ మహోత్సవానికి శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు బడుగు జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి గోశీక బాల నరసింహా, ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్, గోశిక బాలాజీ, గోశిక చంద్రకళ నరసింహా, కోశాధికారి బడుగు సుజాత నరసింహా, సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్దన్, సమన్వయ కార్యదర్శులు బాల్యం అనిల్ కుమార్, గుర్రం సంతోష్ కుమార్ పాల్గొన్నారు.అలాగే ధర్మకర్తల మండలి సభ్యులు కందగట్ల భిక్షపతి, బడుగు లక్ష్మయ్య, చిక్క నర్సింహా, బడుగు శ్రీరాములు, గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ, గుర్రం పాండురంగ, గోశిక నరసింహా, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కాటబత్తిని భీమయ్య, దుర్గా మాతృమండలి ప్రముఖ్ బడుగు సావిత్రి, శ్రీ భావనాబుషి కళానికేతన్ కార్యవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ పూర్వ అధ్యక్షులు, చేనేత పారిశ్రామిక, కార్మిక సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





మురిపించిన పూల పండుగ

వైభవంగా బతుకమ్మ సంబురాలు

కామేపల్లిలో కన్నుల పండుగుగా బతుకమ్మ వేడుకలు

ఉత్సాహంగా హాజరైన వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కె.ఉమ



కామేపల్లి.అక్టోబర్ 17 (విశాల తెలంగాణ) :

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా ఆడపడుచులు అత్యంత ఇష్టంగా జరుపుకునే బతుకమ్మ పండుగ శనివారం మండల కేంద్రమైన కామేపల్లిలో ఐసిడిఎస్, వ్యవసాయ శాఖ, ఐకెపి,వివిధ శాఖల మహిళా అధికారులు,ఉద్యోగులు అంగరంగ వైభవంగా,కన్నుల పండుగుగా నిర్వహించారు.తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది,సాంప్రదా య దుస్తులు ధరించి భక్తిశ్రద్ధల తో పూజలు చేశారు.అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ,ఆటపాట లతో సందడి చేశారు.పూల పండుగ సందర్భంగా పండుగ వాతావరణం,ఆధ్యాత్మికం నెలకొంది.మహిళా అధికారు లు,ఉద్యోగులులు పెద్ద సంఖ్య లో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సహల మధ్య జరుపుకున్నారు. మహిళలు చప్పట్లు,గొంతుకుల ఐక్యతతో బతుకమ్మ పాటలు గానం చేశారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆట పాటల వేడుకలు నేత్రపర్వంగా సాగాయి.ఈ సందర్భంగా కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కె. ఉమ మహిళా అధికారులు, ఉద్యోగులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ..తెలంగాణ సాంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే ఆటపాటల సాంస్కృతిక వైభవమే బతుకమ్మ పండుగ అని పేర్కొంటారు.పువ్వులనే దేవతగా కొలుస్తూ,ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ పండుగ దేశంలోని సాంప్రదాయ పండుగలఅన్నింటిలో ప్రత్యేకమైనదని అన్నారు. తెలంగాణ జీవన విధానానికి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సామాజిక సంస్కృతికి అర్థం పడుతూ ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవితాల్లో అంతర్భాగంగా నిలిచిందని చెప్పుకోవచ్చు అన్నారు.ఆట పాటలతో వైభవంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ ప్రత్యేకతని చెప్పారు. సామాజిక జీవన విధానం, ఐక్యతకు ఈ పండుగ నిలువెత్తు నిదర్శనం అన్నారు.ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవితాల్లో అంతర్భాగమైందన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారాదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి,అంగన్వాడీ టీచర్లు మాలోత్ లక్ష్మీ,మాలోత్ లతా కుమారి,ధరవాత్ ఉమ, హట్కర్ కమల,తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





బీరప్పగడ్డ డివిజన్‌లో రూ.56 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనుల పర్యవేక్షణ

ఉప్పల్ అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

బీరప్పగడ్డ డివిజన్‌లో సుమారు రూ.56 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. బీరప్పగడ్డ డివిజన్‌లోని శంకరయ్య కిరాణా షాపు నుంచి శ్రీనగర్ కాలనీలోని అక్రమ్ ఇంటి వరకు నిర్మిస్తున్న ఈ సీసీ రోడ్డు పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత ప్రమాణాలతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, బస్తీ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, కాలేరు నర్సింగ్ రావు, బాలకృష్ణ గౌడ్, బంటి గౌడ్, బాలాజీ, అక్రమ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

డిండి పథకంపై అనవసర రాద్ధాంతం తగదు

మంత్రివర్గంలో స్వయంగా ఆమోదించి బయట వ్యతిరేకించడం భావ్యం కాదు

మంత్రి జూపల్లి కృష్ణారావు వైఖరిపై కాంగ్రెస్ రాష్ట్ర నేత జక్కలి ఐలయ్య యాదవ్ ఆగ్రహం

రూ. 1,800 కోట్ల పనులకు ఒప్పందాలు పూర్తయ్యాక అడ్డుకోవడం క్షమించరాని నేరం

మునుగోడు /చౌటుప్పల్ అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్వయంగా తీర్మానం చేసి, నిధులు మంజూరు చేసిన సాగునీటి పథకంపై బయటకు వచ్చి భిన్నంగా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ మండిపడ్డారు. ఏదుల జలాశయం నుండి డిండి ఎత్తిపోతల పథకానికి నీరందించే అంశంపై ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడవద్దని హితవు పలికారు. ఈ మేరకు శనివారం ఆయన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఒక బహిరంగ లేఖ రాశారు.

ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ లేఖలోని ముఖ్యాంశాలను వెల్లడించారు:

తీవ్రమైన ఫ్లోరోసిస్ పీడితులకు శాశ్వత పరిష్కారం: దశాబ్దాలుగా తీవ్రమైన ఎముకల వంకర్లు, దంత క్షయానికి కారణమవుతున్న కలుషిత నీటి సమస్యతో అల్లాడుతున్న మునుగోడు, దేవరకొండ ప్రాంత ప్రజల దాహార్తిని, సాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చడమే డిండి పథకం ప్రధాన లక్ష్యం. ఇలాంటి మానవీయ కోణం ఉన్న అంశాన్ని రాజకీయ వివాదాల్లోకి లాగడం శోచనీయం.? గత పాలకుల నిర్లక్ష్యం -- ప్రజా ప్రభుత్వ నిబద్ధత : గత ప్రభుత్వం డిండి జలాశయాల పనులను ప్రారంభించినప్పటికీ, నీటి వనరు ఎక్కడి నుంచి తరలించాలో నిర్ధారించకుండా ప్రాజెక్టును గాల్లో దీపంలా వదిలేసింది. కానీ, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మునుగోడు, దేవరకొండ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నేనావత్ బాలు నాయక్ ల అవిరళ కృషి, నల్లగొండ జిల్లా మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని మంత్రివర్గ ఆమోదంతో ఏదుల జలాశయం నుంచే నీరందించాలని చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.శాస్త్రీయ పరిశీలన -- ప్రభుత్వ ఉత్తర్వులు: శ్రీశైలం వెనుక జలాల నుండి నీటిని తీసుకురావడం సాంకేతికంగా సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వ రంగ నీటిపారుదల సంస్థ నిపుణులు, ఇంజనీర్లు స్పష్టం చేశారు. నార్లాపూర్ మీదుగా నీటిని తరలిస్తే అటవీ అనుమతుల సమస్యలు, సుదీర్ఘమైన సొరంగ మార్గాల నిర్మాణం కారణంగా ప్రభుత్వ ఖజానాపై దాదాపు రూ. 10 వేల కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతుంది. అన్ని సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అత్యుత్తమ మార్గంగా ఏదుల జలాశయాన్ని ఎంపిక చేస్తూ 2025 జనవరి 22న ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.రూ. 1,800 కోట్ల పనుల రద్దు కోరడం అన్యాయం: ప్రధాన కాలువలు, నీటి విడుదల ముఖద్వారాలు, సొరంగ మార్గం నిర్మాణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 1,800 కోట్లు మంజూరు చేసి, నిర్మాణ పనుల ఒప్పందాలను (టెండర్లు) సైతం ఖరారు చేసింది. పనులు ప్రారంభమయ్యే కీలక దశలో పథకాన్ని రద్దు చేయాలని కోరడం నల్లగొండ జిల్లా ప్రజలకు తీరని ద్రోహం చేయడమే.కృత్రిమ జల వివాదాలు సృష్టించవద్దు : పాలమూరు, నల్లగొండ జిల్లాల మధ్య కొందరు నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కృత్రిమంగా జల వివాదాలను రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారని ఐలయ్య యాదవ్ ఆరోపించారు.? కృత్రిమ జల వివాదాలు సృష్టించవద్దు : పాలమూరు, నల్లగొండ జిల్లాల మధ్య కొందరు నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కృత్రిమంగా జల వివాదాలను రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారని ఐలయ్య యాదవ్ ఆరోపించారు. మంత్రివర్గంలో కీలక స్థానంలో ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఇలాంటి అనవసర వివాదాలకు ఆజ్యం పోయకుండా, సామూహిక బాధ్యతతో ఈ పథకం త్వరితగతిన పూర్తి కావడానికి సహకరించాలని కోరారు.?మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల ప్రజల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న డిండి పథకానికి సంబంధించి భూసేకరణ, నీటి విడుదల పనులు, సొరంగ మార్గం, కాలువ పనులను తక్షణమే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



జనాభా గణన రెండో దశపై రెండు రోజుల శిక్షణ పూర్తి

మహబూబ్ నగర్, అక్టోబర్ 17(విశాల తెలంగాణ ప్రతినిధి):

జిల్లాలో చేపట్టనున్న జనాభా గణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించేందుకు చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించిన రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది.అక్టోబర్ 16, 17 తేదీల్లో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి ఖుష్బూ గుప్తా సమక్షంలో ప్రారంభమైంది. హైదరాబాద్ నుంచి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ భారతి హోలీకేరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెండో రోజు శిక్షణలో భాగంగా హైదరాబాద్ నుంచి వచ్చిన శిక్షకులు చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు జనాభా గణన రెండో దశలో చేపట్టాల్సిన పనులు, అనుసరించాల్సిన విధానాలు, సాంకేతిక అంశాలపై వివరించారు. ముఖ్యంగా ప్రాక్టికల్ సెషన్ల ద్వారా జనాభా గణన నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలను క్షుణ్ణంగా వివరించి, అధికారులకు ఆచరణాత్మక శిక్షణ అందించారు. శిక్షణలో పాల్గొన్న అధికారుల సందేహాలను నివృత్తి చేసి, విధుల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెన్సస్ అధికారి బి. నర్సింలు, జిల్లా అదనపు సెన్సస్ అధికారి పి. శ్రీనివాస్, గణాంక శాఖ మాజీ డైరెక్టర్,కన్సల్టెంట్ దయానందం,శిక్షకులు శివరామకృష్ణ, చార్జ్ అధికారులు, చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

హైదరాబాద్ అక్టోబర్ 17(విశాల తెలంగాణ)

మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకటరావు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపారు. కళాశాల కార్యదర్శి టి.వి. రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలు, దాండియా నృత్యాలతో సందడి చేశారు. అందంగా అలంకరించిన బతుకమ్మల్లో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

చేగుంట అక్టోబర్ 17 విశాల తెలంగాణ





మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని హనుమాన్ వీధిలో కొలువైన దుర్గామాత అమ్మవారి సన్నిధిలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేగుంట ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు భక్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధల మధ్య అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, చేగుంట మహాకాళి ఆలయ కమిటీ అధ్యక్షుడు సంద్రు గుసతీష్.ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ, చేగుంట గ్రామ వార్డు సభ్యులు, చేగుంట గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్, ఈవో, డిన్ను, ఎర్ర శీను, అయిత దివాకర్, వల్ప అనిల్, శ్రీ రామ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'ది జర్నీ ఆఫ్ ఎ గ్రెయిన్' కళా పోటీ

హైదరాబాద్, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ) :

వ్యవసాయ ప్రక్రియలపై తెలంగాణ విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వజ్రతేజ రైస్ క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ త్వరలో ప్రారంభించనున్న బీజమ్ బీయ్యం బ్రాండ్ ఆధ్వర్యంలో 'ది జర్నీ ఆఫ్ ఎ గ్రెయిన్' పేరుతో రాష్ట్రవ్యాప్త కళా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వజ్రతేజ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ హనుమాన్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి తోకలసి ఆయన మాట్లాడుతూ 6 నుంచి 12వ తరగతి విద్యార్థులు వరి సాగు దశలను చిత్రాల ద్వారా ఆవిష్కరించే ఈ పోటీలో పాల్గొనేందుకు అక్టోబర్ 31 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. మొదటి ముగ్గురు విజేతలకు రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.8 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఉచిత రిజిస్ట్రేషన్‌కు registration.beejam.co.inను సంప్రదించాలని సూచించారు.



దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో

ఘనంగా బతుకమ్మ వేడుకలు..

మహిళా ఉద్యోగులు, పాదుపు సంఘాల సభ్యులు

పారిశుధ్య మహిళా కార్మికుల ఆటపాటలతో సందడి..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,అక్టోబర్17(విశాల తెలంగాణ):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యులు, ఆర్‌పీలు, పారిశుధ్య మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడారు. చప్పట్లు కొడుతూ సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. మహిళా ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనడంతో సర్కిల్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య మహిళా కార్మికులతో కలిసి బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతోపాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, సర్కిల్ కార్యాలయ సిబ్బంది, మహిళా ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యులు, ఆర్‌పీలు, పెద్ద సంఖ్యలో పారిశుధ్య మహిళా కార్మికులు పాల్గొన్నారు.



సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు సీఐ ప్రతాప లింగం సూచన

మునగాల, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల సీఐ ప్రతాప లింగం సూచించారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత పద్ధతులు, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సీఐ ప్రతాప లింగం మాట్లాడుతూ.. బ్యాంకు అధికారులు, పోలీసులమని చెప్పుకుంటూ ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు అడిగే వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం, ఏటీఎం కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలను ఎవరికీ వెల్లడించకూడదని స్పష్టం చేశారు.అధిక వడ్డీ ఆశ చూపే లోన్ యాప్‌లు, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేయడం, లాటరీలు తగిలాయని సందేశాలు పంపడం వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయనే ప్రకటనలను నమ్మి పెట్టుబడులు పెట్టడం వల్ల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని, కుటుంబ సభ్యులకు సైతం సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంజీవరెడ్డి, సర్పంచ్ కుంచెం ఇందిరా నరసయ్య, మొగిలిచర్ల సీతారాములు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తాండూరులోని రాజీవ్ కాలనీలో కమ్యూనిటీ కార్డెన్ సర్చ్

తాండూరు, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ) :

తాండూరులోని రాజీవ్ కాలనీలో కమ్యూనిటీ కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు శాంతిభద్రతలు, వ్యక్తిగత భద్రత, నేరాల నివారణ, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండటం, అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై పోలీసులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తాండూరు సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ ఎన్. యాదయ్య మాట్లాడుతూ, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాలను నియంత్రించడం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని, ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలను గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ, నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. సరైన పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలు, 9 త్రిచక్ర వాహనాలు కలిపి మొత్తం 42 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, పాపిలాన్ డివైస్ సహాయంతో ఒక అనుమానిత వ్యక్తిని గుర్తించారు.ఈ కార్యక్రమం లో తాండూర్ టౌన్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, కరణ్ కోట్ సి ఐ ప్రవీణ్ కుమార్, సబ్ డివిజన్ ఎస్.ఐ లు విట్టల్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.





ఇండ్లు లేని పేదలు ఉండొద్దు.

ఎంఎల్సి శంకర్ నాయక్.

మిర్యాలగూడ అక్టోబర్ 17 (విశాల తెలంగాణ ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలు ఉండకుండా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని శాసన మండలి సభ్యులు,ఆదివాసి కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కేతవాత్ శంకర్ నాయక్ అన్నారు.శనివారం దామరచర్ల మండలం నూనావత్ తండాలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పేదలు లేని ఇల్లు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సహకారం చేసేందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చామని పేర్కొన్నారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రతను ఆత్మగౌరవాన్ని ఇస్తుందని చెప్పారు.ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన నూనావత్ రామచంద్రు శారదా దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సైదా నాయక్, వెంకన్న, బాలు, బాబు, రాము, బాలు ధర్మ, ఉపేందర్, మేఘ్యు, నరేష్ తదితరులు పాల్గొన్నారు



రెండవసారి ఏకగ్రీవంగా ఎస్సి సెల్ గుండ్ల పోచంపల్లి డివిజన్ అధ్యక్షుడిగా కుండ భానుచందర్

మేడ్చల్ అక్టోబర్ 17(విశాల తెలంగాణ)



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ సర్కిల్ గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గుండ్లపోచపల్లి గ్రామానికి చెందిన భానుచందర్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కుండ భానుచందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రెండవసారి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ,హరివర్ధన్ రెడ్డి ,నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చెన్నయ్య, టీపీసీసీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ మురళీ అన్న, మేడ్చల్ ఏ బ్లాక్ మాజీ అధ్యక్షులు పాసుగంటి మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిత్యం ప్రజా సేవకు అంతితం చేస్తూ, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ముందుకు సాగుతానని అన్నారు.గుండ్లపోచంపల్లి 299 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీ సెల్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మాడ్గులపల్లి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే

10లక్షలతో సమభావన సంఘ భవనం,20 లక్షలతో వ్యయంతో నిర్మించిన నూతన పంచాయతీ భవనం ప్రారంభం.

లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు,స్మార్ట్ కార్డుల పంపిణీ

మాడుగులపల్లి/వేములపల్లి, అక్టోబర్ 17(విశాల తెలంగాణ)

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను ఘనంగా ప్రారంభించారు.గ్రామంలో 10లక్షల వ్యయంతో నిర్మించిన సమభావన సంఘ భవనం,20లక్షల వ్యయంతో పూర్తి చేసిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సర్వాంగీణ వికాసానికి, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను శాసనసభ్యుల చేతుల మీదుగాఅందజేశారు.పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లె శిరీష లింగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వడ్డే సైదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, సర్పంచులు బెల్లి జానయ్య, కొత్త దశరథ,గంనిపెల్లి మోహన్,అనిల్ రెడ్డి, మారపల్లి లక్ష్మి, తహశీల్దార్ సరోజ పావని, ఎంపీడీవో వంశీధర్,డిప్యూటీ తహశీల్దార్ కత్తుల సైదులు, ఏపీఎం మధుసూదన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, జిపివో సతీష్, ఇతర అధికారులు, గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





వాకిటి మధును అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిర్యాలగూడ, అక్టోబర్ 17(విశాల తెలంగాణ ప్రతినిధి):

హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో నిర్వహించిన బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డులకు జ్యూరీ సభ్యుడిగా నియమితులైన మిర్యాలగూడ వాసి వాకిటి మధును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం హైదరాబాద్‌లో అభినందించి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖులు వాకిటి మధును అభినందించారు



గాజులరామారం సర్కిల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

మహిళా సంఘాల సభ్యులతో కలిసి

బతుకమ్మకు పూజలు.. ఆటపాటలతో సందడి..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,అక్టోబర్17(విశాల తెలంగాణ):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను గాజులరామారం సర్కిల్‌లో యూసీడీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వేడుకల్లో సమాఖ్య అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మకు పూజలు నిర్వహించి, ఉత్సాహంగా ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యు. వెంకటరాములు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు ప్రమీల, విజయలక్ష్మి, ఏసీపీ సుమిత్ర, యూసీడీ ప్రాజెక్టు అధికారి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సర్కిల్ అధికారులు పాల్గొన్నారు. మహిళలంతా ఐకమత్యంతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలు ఉల్లాసంగా సాగాయి.




ప్రజల గుండెల్లో చెరగని ముద్ర.. వారాల వినోద్ కుమార్!..

- జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ..

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆశీస్సులతో ప్రజాసేవలో ముందడుగు..





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,అక్టోబర్17(విశాల తెలంగాణ):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 292వ సాయిబాబా నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వారాల వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ జనహృదయ నేతగా గుర్తింపు పొందిన వారాల వినోద్ కుమార్‌కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలే ప్రథమ ప్రాధాన్యం.. సేవే లక్ష్యం!..

రాజకీయాల్లో పదవుల కంటే ప్రజల ఆదరాభిమానాలే గొప్పవని విశ్వసించే నాయకుల్లో వారాల వినోద్ కుమార్ ఒకరు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.

ఎమ్మెల్యే వివేకానంద్ ఆశీస్సులతో.. ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు!..

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్ కేపీ వివేకానంద్ ఆశీస్సులతో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడిగా వారాల వినోద్ కుమార్ గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నాయకత్వం సూచనలకు అనుగుణంగా పనిచేస్తూ స్థానికంగా పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తున్నారు.ప్రజా సమస్యలపై స్పందించడం, స్థానికుల అవసరాలను గుర్తించడం, అందరితో ఆత్మీయంగా మెలగడం వంటి లక్షణాలు ఆయనకు ప్రజల్లో అభిమానాన్ని పెంచుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఆప్యాయతను పంచుకుంటూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొనడమే నాయకుడిగా ఆయనకున్న ప్రత్యేకతను చాటుతోంది.

జన్మదిన వేళ శుభాకాంక్షల వెల్లువ!..

వారాల వినోద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ, ప్రజల ఆదరాభిమానాలను పొందాలని ఆకాంక్షించారు.ప్రజలతో అనుబంధం.. సేవలో నిబద్ధత.. పార్టీ పట్ల విధేయత.. ఇవే వారాల వినోద్ కుమార్‌ను ప్రజలకు చేరువ చేస్తున్నాయని ఆయన అభిమానులు పేర్కొంటున్నారు.

అర్హులకు చట్టపరమైన హక్కులు, న్యాయ సహాయం అందించడమే లక్ష్యం

రామోజీ నాయక్ తండాలో న్యాయ సేవల మెగా డ్రైవ్ ముగింపు కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు, సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



తుర్కపల్లి, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

అర్హులైన ప్రతి ఒక్కరికీ చట్టపరమైన హక్కులు కల్పించడంతో పాటు ఉచిత న్యాయ సహాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థల ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సీహెచ్. పంచాక్షరి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం రామోజీ నాయక్ తండాలో ఆగస్టు 25 నుంచి నిర్వహిస్తున్న న్యాయ సేవల మెగా డ్రైవ్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పంచాక్షరి మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో గ్రామ ప్రజలకు న్యాయ సేవలు అందించడంతో పాటు అర్హులకు పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు కల్పించినట్లు తెలిపారు. బాలికలకు సైకిళ్లు, యువతకు పోటీ పరీక్షల పుస్తకాలు, అవసరమైన వారికి కళ్లద్దాలు అందించిన దాతలను అభినందించారు.జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు మిలింద్ కాంబ్లే మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులపై అవగాహన కలిగి ఉండటంతో పాటు ప్రాథమిక విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో న్యాయం, బాధ్యతాయుతమైన పౌరసత్వం బలోపేతమవుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, చట్టాలను గౌరవించడం పౌరులందరి బాధ్యత అని అన్నారు. రామోజీ నాయక్ తండా ప్రజలకు ప్రభుత్వపరంగా, చట్టపరంగా అందాల్సిన అన్ని ప్రయోజనాలు కల్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవీలత మాట్లాడుతూ మెగా డ్రైవ్‌లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో అర్హులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను పునఃప్రారంభించడం ఈ కార్యక్రమంలో ప్రధాన విజయంగా నిలిచిందని పేర్కొన్నారు.అడ్వకేట్, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడు రహీం మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను పేదరికం, ఆర్థిక అసమానతలు తదితర కారణాలతో ఎవరూ కోల్పోకూడదన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, గ్రామస్థాయిలో అక్షరాస్యతతో పాటు న్యాయ విజ్ఞానాన్ని పెంచుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.గ్రామ సర్పంచ్ బానోతు సతీష్ కుమార్ మాట్లాడుతూ రామోజీ నాయక్ తండాను ఈ కార్యక్రమానికి ఎంపిక చేయడం ద్వారా గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఇందుకు సహకరించిన అధికారులకు, న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రేషన్ షాపు, సబ్‌సెంటర్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాల నిషేధం, బాల్యవివాహాల నిర్మూలనపై ప్రదర్శించిన నాటికలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలికలకు సైకిళ్లు, యువతకు పోటీ పరీక్షల పుస్తకాలు, అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంక్షేమ శాఖ అధికారి సీహెచ్. శ్రీనివాస్, డీఆర్డీఓ నాగిరెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మంజూషారాణి, ఏవో ఉమ, గ్రామ లీగల్ క్లినిక్ న్యాయ సేవా సంస్థ ప్యానెల్ అడ్వకేట్ పిడుగు ఐలయ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య సహాయ న్యాయవాది భూపాల్ రెడ్డి, బొమ్మ వెంకటేశం, రాజశేఖర్, గంధం నాగరాజు, ఇతర న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రామచంద్రపురం బతుకమ్మ కొలనులో ఎలాంటి సుబ్రం చెయ్యలేదు



రామచంద్రపురం, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ ప్రతినిధి)

పటాన్‌చెరు రామచంద్రపురం డివిజన్ బతుకమ్మ కొలునోలో సుబ్రమ్ చెయకుండనే అంధులు నీలు చెరువు నీలు నింపడం వల్ల చాల దుర్వాసన వస్తునవి దాని వల్ల ప్రజలు ఇభంధి పడ్డారు వెంటనె దేనికి సంబందించిన అధికారులు స్పందించి కంట్రోక్టర్తో చేర్యాలు తీసుకోవాల్ని కోరుతు ఈశ్వర్ సింగ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు,నవీన్ గౌడ్, అప్పల భాస్కర్, రాములు యాదవ్, శంకర్ ముధి రాజ్, సంపత్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కిరణ్ గౌడ్ పోచమ్మ గుడి కమిటీ సభ్యులు.

చేగుంట లో అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం:

చేగుంట అక్టోబర్ 17 విశాల తెలంగాణ

చేగుంట పట్టణ కేంద్రం లో అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని చేగుంట బ్యాట్మింటన్ అధ్యక్షులు పి. విష్ణు కుమార్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా లో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు; ముందుగా పట్టణంలోని మక్కరాజుపేట రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి అమరులకు నివాళులర్పించిన అనంతరం, అక్కడి నుంచి పట్టణ పురవీధుల్లో విద్యార్థులు, యువతతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు; పేదరికం లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నిస్సహాయులకు చేతనైన సహాయం అందించడమే నిజమైన మానవత్వమని పిలుపునిచ్చారు; అనంతరం సెమీ ఆర్ఫన్ పిల్లలకు పౌష్టికాహారంగా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి. విష్ణు, ఎన్. కిషోర్, వివేక్, అక్బర్, వెంకటి, శేఖర్, అనిల్, గణేష్, శ్రావణ్, రవి, నరేష్, బాలేష్, జీవన్, శామ్,మధు, యూసఫ్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి ని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు, డిసిసి అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి ఎమ్మెల్యే నాయిని

వరంగల్ విశాల తెలంగాణ అక్టోబర్ 17 :

శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా త్రినగరి వరంగల్‌లోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి అమ్మవారిని శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దర్శించుకొన్నారు. వారి వెంట హనుమకొండ డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ విశేషాలను, ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. దర్శనా నంతరం అర్చకులు వారికి అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం పలికారు.



బతుకమ్మ సంబరాలకు ఆడపడుచులకు చీరల పంపిణీ

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి

తుర్కపల్లి, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

బతుకమ్మ, దసరా పండుగలను మహిళలు సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. శనివారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని గ్రామంలోని ఆడపడుచులకు ఆయన చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కల్లూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఐకమత్యంతో, సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. పండుగ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, నాయకులు కల్లూరి కరుణాకర్ రెడ్డి, కల్లూరి వెంకట నరసింహారెడ్డి, కల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కందుకూరి నవీన్ కుమార్, వేముల లక్ష్మీ నరసయ్య, కొడపాక పాపయ్య, కొడపాక సోమయ్య, కొడపాక మహేష్, వేముల మధు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.



ఏపీఎల్‌లో టేబుల్ టాపర్‌గా కాకతీయ నైట్స్

హైదరాబాద్, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ) :



ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌లో కాకతీయ నైట్స్ 6-0తో మైటీ మరాఠాస్‌పై విజయం సాధించి లీగ్ దశను టేబుల్ టాపర్‌గా ముగించింది. శనివారం నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరిగిన మ్యాచ్‌లో నికో వీనర్, వెన్నం జ్యోతి సురేఖ 60కి 60 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. మరాఠాస్ తరఫున బొమ్మదేవర ధీరజ్, అలెజాండ్రా వాలెంటియా పోరాడినా ఫలితం దక్కలేదు. కాకతీయ నైట్స్ స్టార్ ఆర్చర్ నీరజ్ చౌహాన్‌కు విశ్రాంతినిచ్చింది. ఏపీఎల్ నిర్వహణను వరల్డ్ ఆర్చరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, 1992 స్పెయిన్ ఒలింపిక్ స్వర్ణ పతక విజేత జువాన్ కార్లోస్ హోల్ గాడో ప్రశంసించారు.

ఓపీఎస్‌లు పండుగల వేళ పస్తులేనా..?:

రెండు నెలలుగా ఆగిన వేతనాలు

పండుగల వేళ కూడా జీతాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు.

మంగపేట, అక్టోబర్ 17(విశాల తెలంగాణ):

మంగపేట మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం నుంచి పరిపాలనా వ్యవహారాల వరకు నిరంతరం శ్రమిస్తున్న గ్రామ పంచాయతీ ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు (ఓపీఎస్‌లకు) వేతన కష్టాలు తీవ్ర రూపం దాల్చాయి. నెలల తరబడి జీతాలు అందకపోవడంతో తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక జిల్లాలోని ఓపీఎస్‌లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

ఒత్తిడి ఎక్కువే.. ప్రతిఫలం ఏదీ?

రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులతో సమానంగా, వీలైతే వారికంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్నప్పటికీ అధికారులు తమ సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ఓపీఎస్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం పనిఒత్తిడి, పైఅధికారుల ఆదేశాల నడుమ గ్రామాల్లో అభివృద్ధి పనులు, పారిశుధ్య పర్యవేక్షణ చూస్తున్న తమకు కనీసం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం దారుణమని వాపోతున్నారు.

పండుగ వేళ కన్నీటి పస్తులు

గడచిన రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో నిత్యావసరాలు కొనుగోలు చేయడానికి కూడా చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పండుగల సమయంలోనైనా బకాయి వేతనాలు చెల్లిస్తారని ఆశపడినా నిరాశే మిగిలిందని వారు ఆవేదన చెందారు. “పండుగ రోజైనా మా కుటుంబాలు సంతోషంగా ఉండవద్దా? మేం పస్తులు ఉండాల్సిందేనా?” అని ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వం స్పందించాలి..

నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే తమ ప్రాథమిక హక్కు అయిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఓపీఎస్‌లు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ జీతాలను చెల్లించి, తమ కుటుంబాలను ఆదుకోవాలని ములుగు జిల్లా ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు వేడుకుంటున్నారు.



సాయిపూర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

- వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

సాయిపూర్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ వేడుకల అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం సాయిపూర్ లో బతుకమ్మ సంబరాలు ఆటపాటలతో అంబరాన్ని అంట్టాయి. బతుకమ్మ సంబరాలు అంభారాన్ని అంట్టాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




విద్యుత్ కోతలతో రైతుల విలవిల.. పంట నష్టపరిహారం చెల్లించాలి

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలి: బీజేపీ నాయకుల డిమాండ్

ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

తుర్కపల్లి, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

రాష్ట్రంలో విద్యుత్ కోతలను తక్షణమే నివారించి రైతులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పరిహారం అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, బొల్లు నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు.శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ పిలుపు మేరకు జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విద్యుత్ కోతలకు నిరసనగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తరచూ విద్యుత్ కోతలు విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు సాగునీరు అందించాల్సిన కీలక సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడుతోందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలపై తక్షణమే స్పందించి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టాల నుంచి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని కోరారు. పథకానికి రాష్ట్ర



ప్రభుత్వం చెల్లించాల్సిన వాటాను తక్షణమే చెల్లించి, అర్హులైన రైతులకు బీమా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా మీడియా కో-కన్వీనర్ భానోత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు యట పెంటయ్య, రాష్ట్ర ట్రేడర్స్ సెల్ కార్యవర్గ సభ్యుడు కందుకూరి చల్మయ్య, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడు చాంద్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, పాముల రామచంద్రం, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు మేకల పాండు యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఆకుల భాస్కర్, గుండెబోయిన మల్లేశం, బర్మా జంగయ్య, పులి భలేష్, తిరుమణి నరేశ్ గౌడ్, తిరుమల రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షాభావంతో నెర్రెలు బారిన చేలు.. అన్నదాతకు అండగా ఉంటాం

ఆరెగూడెంలో ఎండిన పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ ఉన్నతాధికారి సురేంద్ర మోహన్

వరికి బదులుగా ఆరుతడి, తాటిజాతి నూనె గింజల పంటల వైపు మొగ్గు చూపాలని పిలుపు

కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపుతామని రైతులకు భరోసా

?చౌటుప్పల్, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ):

వాతావరణ మార్పుల వల్ల నెలకొన్న వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి. వర్షాలు లేక నిలువునా ఎండిపోతున్న పంటలను కాపాడుకోలేక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో నీటి కొరతతో వాడిపోయిన పత్తి పంటలను రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్ర మోహన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?పొలాల్లోకి దిగి ఎండిన పత్తి చేలను స్వయంగా పరిశీలించిన ఆయన, స్థానిక రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా దక్కే పరిస్థితి లేదని రైతులు ఆయన ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు.ప్రత్యామ్నాయ పంటలే శ్రేయస్కరం:ఈ సందర్భంగా సురేంద్ర మోహన్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులు, వర్షపాత లోటు దృష్ట్యా రైతులు నీటి వినియోగం ఎక్కువగా ఉండే సంప్రదాయ వరి సాగుకు స్వస్తి పలకాలని సూచించారు. తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. మార్కెట్లో మంచి గిరాకీ, ప్రభుత్వ ప్రోత్సాహం ఉన్న తాటిజాతి నూనె గింజల సాగు రైతులకు దీర్ఘకాలికంగా అధిక లాభాలను అందిస్తుందని పేర్కొన్నారు. అలాగే రైతు ఉత్పత్తిదారుల



సంఘాల ద్వారా పట్టు పురుగుల పెంపకం చేపట్టాలని, రైతులు తమ పంట దిగుబడులను దళారుల ప్రమేయం లేకుండా స్వయంగా అమ్ముకోవడం ద్వారా ఆర్థిక స్వయం సమృద్ధి సాధించవచ్చని మార్గనిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి పంట నష్టం నివేదిక: పత్తి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వ్యవసాయ కార్యదర్శి భరోసా ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా వర్షాభావం వల్ల వాటిల్లిన పంట నష్టంపై సమగ్ర నివేదిక రూపొందించి, రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రమణారెడ్డి, జిల్లా తోటల పెంపకం శాఖ అధికారిణి కె. హేమలత, మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, మండల తోటల పెంపకం శాఖ అధికారిణి కవిత, వ్యవసాయ విస్తరణ అధికారిణి వెన్నెల, స్థానిక ప్రజాప్రతినిధులు ఎన్నపల్లి వెంకట్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ నిమ్మల సత్యనారాయణతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పటాన్ చెరు నియోజకవర్గం, రామచంద్రాపురం డివిజన్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు...

పటాన్‌చెరు అక్టోబర్ 17(విశాల తెలంగాణ ప్రతినిధి)

రాయసముద్రం చెరువు పోచమ్మ ఆలయం వద్ద ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పటాన్ చెరు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆడపడుచులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగగా నిర్వహిస్తోందని, ఆడబిడ్డలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ శ్రీ తొంటా అంజయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, పెద్దరాజు, అప్పల భాస్కర్ పెద్ద ఎత్తున మహిళలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



బల్మూర్ వెంకట్ రాకతో దద్దరిల్లిన జమ్మికుంట!

వేడెక్కిన రాజకీయం

తొలి పర్యటనలోనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఘాటు విమర్శలు..

ఉపఎన్నిక వస్తే కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం!

జమ్మికుంట, అక్టోబర్ 17(విశాల తెలంగాణ):



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ, విప్ బల్మూర్ వెంకట్ జమ్మికుంట పర్యటన రాజకీయంగా వేడిని రాజేసింది. విప్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జమ్మికుంటకు వచ్చిన ఆయనకు యువకులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా పేలుళ్లు, యువత డ్యాన్స్ లతో పట్టణంలో సందడి నెలకొంది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బల్మూర్ వెంకట్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజలు నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వివాదాలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన ప్రజాప్రతినిధి, వివాదాస్పద వ్యాఖ్యలతో రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారని విమర్శించారు.

ఉపఎన్నిక వస్తే కాంగ్రెస్ విజయం ఖాయం!

కౌశిక్ రెడ్డి వ్యవహారశైలిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన బల్మూర్ వెంకట్, హుజురాబాద్ ప్రజల సమస్యలు పట్టించుకునేది పోయి కౌశిక్ రెడ్డి ఒక సైకోల వ్యవహరిస్తున్నాడు అని మాట్లాడం జరిగింది. ఎథిక్స్ కమిటీ నిర్ణయం అనంతరం ఉపఎన్నికలు వస్తే హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.విప్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన తొలి జమ్మికుంట పర్యటనలోనే కౌశిక్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వెంకట్ చేసిన వ్యాఖ్యలు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు యువత సందడి, మరోవైపు రాజకీయ విమర్శలతో జమ్మికుంటలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది.హుజురాబాద్ రాజకీయాల్లో రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

18 ఆదివారం అక్టోబర్ 2026

విశాల తెలంగాణ
తెలుగు దినపత్రిక

ఏఐపిసి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాక తొలిసారి గాంధీభవన్ కు విచ్చేసిన మధుయాష్కి గౌడ్

రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 17 (విశాల తెలంగాణ ప్రతినిధి):

ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపిసి) చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి గాంధీభవన్ కు విచ్చేసిన మధుయాష్కి గౌడ్ కు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సాదరంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ ను మహేష్ కుమార్ గౌడ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజా చైతన్యానికి యువ దర్శకులు కదలాలి

- భారతీయ సినిమాకు హైదరాబాద్‌ను ప్రధాన కూడలిగా తీర్చిదిద్దుతాం: భట్టి విక్రమార్క
- బతుకమ్మ సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక
- వాతావరణ మార్పులు, నీటి సంక్షోభంపై షార్ట్‌ఫిల్మ్‌లతో అవగాహన కల్పించాలి
- యువ సినీ ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం

హైదరాబాద్ శిల్ప కళావేదికలో బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అవార్డ్స్--2026లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



విశాల తెలంగాణ, హైదరాబాద్

యువ ఫిలిం మేకర్లు తమ సృజనాత్మకతతో సమాజాన్ని ఆలోచింపజేసే లఘు చిత్రాలను రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభం వంటి సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. బతుకమ్మ పండుగలో రంగురంగుల పూలు ఎలా విరబూస్తాయో, యువ ఫిలిం మేకర్ల జీవితాలు కూడా విజయాలతో అలా వికసించాలని ఆకాంక్షించారు. యువ దర్శకులు మంచి కథలతో ముందుకు వచ్చి, వినోదంతో పాటు సమాజానికి మేలు చేసే చిత్రాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను కేవలం తెలుగు చిత్ర పరిశ్రమకే పరిమితం చేయకుండా, భారతీయ సినిమాకు ప్రధాన కూడలిగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ యువతలోని సినీ ప్రతిభను ప్రోత్సహిస్తూ, జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను ప్రముఖ సినీ గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అవార్డ్స్--2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భట్టి విక్రమార్క జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపమని అన్నారు. వివిధ రంగులు, సువాసనలతో కూడిన పూలు ఒకచోట చేరినట్లుగా సమాజంలోని భిన్న వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చే వేడుక బతుకమ్మ అని పేర్కొన్నారు. అందుకే ఈ పండుగ సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు.

హైదరాబాద్‌ను భారతీయ సినిమాకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం

తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లోనే ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులకు తగిన అవకాశాలు లేవనే అభిప్రాయం గతంలో ఉండేదని భట్టి విక్రమార్క అన్నారు. అయితే, ప్రస్తుతం తెలంగాణకు చెందిన పలువురు దర్శకులు, హీరోలు, నిర్మాతలు చిత్ర పరిశ్రమలో తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో సృజనాత్మకతకు కొదవలేదని, యువ ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని చెప్పారు. హైదరాబాద్‌ను భారతీయ సినిమా పరిశ్రమకు ప్రధాన గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా రాష్ట్ర మంత్రివర్గం ఈ దిశగా ఆలోచనలు చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సినీ రంగ ప్రముఖులను హైదరాబాద్‌కు ఆహ్వానించడం, ఇక్కడ సినిమా రంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, అనుకూల వాతావరణాన్ని కల్పించడం ద్వారా నగరాన్ని భారతీయ సినిమా రంగంలో కీలక కేంద్రంగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

మూడు నిమిషాల్లో కథ చెప్పడమూ గొప్ప సృజనాత్మకతే

యువ దర్శకుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ నిర్వహించడం అభినందనీయమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. మూడు గంటల సినిమాలో చెప్పగలిగే కథను కేవలం రెండు, మూడు నిమిషాల నిడివి ఉన్న షార్ట్‌ఫిల్మ్‌లో చెప్పడం ఎంతో సృజనాత్మకతతో కూడుకున్న విషయమని పేర్కొన్నారు. తక్కువ సమయంలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, తమ ఆలోచనను సమర్థంగా వ్యక్తీకరించగలిగిన యువ దర్శకులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోటీలో అవార్డులు అందుకోని వారి చిత్రాల్లోనూ మంచి ప్రతిభ కనిపించిందని పేర్కొంటూ, అవార్డు రాకపోయినంత మాత్రాన నిరుత్సాహపడవద్దని యువ ఫిలిం మేకర్లకు సూచించారు. భవిష్యత్తులో ఎవరు గొప్ప దర్శకులుగా ఎదుగుతారో ఇప్పుడే చెప్పలేమని, అందరూ తమ సృజనాత్మకతను కొనసాగిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువ దర్శకులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షార్ట్‌ఫిల్మ్‌లు, పాటలు, జానపద గీతాలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, వ్యాసాలు తదితర విభాగాల్లో మొత్తం 29 అవార్డులతో యువ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. యువత రూపొందించిన షార్ట్‌ఫిల్మ్‌లను వీక్షించి, ప్రతిభావంతులను మరింతగా ప్రోత్సహించే అవకాశాలను పరిశీలిస్తానని తెలిపారు.

వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

సినిమా వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాలను అందించే సాధనంగా మారాలని భట్టి విక్రమార్క అన్నారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులు, సూపర్ ఎల్‌నినో ప్రభావాలు, ఉష్ణోగ్రతల పెరుగుదల, వర్షపాతంలో మార్పులు ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడంలో యువ దర్శకులు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే కథలతో, ఆకట్టుకునే దృశ్యాలతో షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించి ప్రకృతి పరిరక్షణ, నీటి పొదుపు, పర్యావరణ సమతుల్యతపై చైతన్యం కల్పించవచ్చన్నారు. ఒక చిన్న గ్రామంలో జరిగే సంఘటన ఆధారంగా రూపొందించిన లఘు చిత్రం కూడా నేటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపగలదని చెప్పారు. యువ దర్శకుల చేతుల్లో సమాజాన్ని ఆలోచింపజేసే శక్తి ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

భవిష్యత్తులో నీటి లభ్యత కీలక సమస్యగా మారే ప్రమాదం ఉందని ఉప ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఆహార ధాన్యాల లభ్యతతో పోలిస్తే తాగునీటి నిల్వలు, వాటి సంరక్షణపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపాతం పరిస్థితులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నీటి ఆవిరి పెరుగుదల వంటి అంశాలు భవిష్యత్తులో నీటి వనరులపై ఒత్తిడిని పెంచవచ్చని పేర్కొన్నారు. మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా ఎలా కాపాడుకోవాలి, వర్షపు నీటిని ఎలా ఒడిసిపట్టాలి, ప్రకృతిని ఎలా పరిరక్షించాలి వంటి అంశాలను కథాంశాలుగా తీసుకొని షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించాలని యువ దర్శకులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో బాధ్యతాయుతమైన ఆలోచనలను పెంపొందించడంలో కళాకారులు, కథానాయకులు, ఫిలిం మేకర్లు కీలక పాత్ర పోషించగలరని చెప్పారు.

విద్యుత్ పొదుపుపైనా చైతన్యం అవసరం

రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వాతావరణ మార్పుల ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించే కథాంశాలను కూడా యువ దర్శకులు ఎంచుకోవాలని సూచించారు. ప్రజల దైనందిన జీవితానికి ఉపయోగపడే సందేశాలను సృజనాత్మకంగా అందిస్తే షార్ట్‌ఫిల్మ్‌లు సామాజిక మార్పునకు దోహదపడతాయని పేర్కొన్నారు.

కళలు, సృజనాత్మకతకు ప్రభుత్వ ప్రోత్సాహం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కళలు, సృజనాత్మకత పట్ల ఆసక్తి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో చదువుకున్న నేపథ్యంలో కళారంగంలోని ప్రతిభను ప్రోత్సహించే ప్రయత్నాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి అవకాశాలు కల్పించడం ద్వారా తెలంగాణ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే దర్శకులు, కళాకారులు ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు.



కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు...

ప్రకృతి ఆరాధనకు, సామాజిక ఐక్యతకు ప్రతీకగా తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల వేడుకలు..


మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 17(విశాల తెలంగాణ):

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రకృతి ఆరాధన, మహిళల ఐక్యత, సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వివిధ శాఖల మహిళా అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.జిల్లా రెవెన్యూ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా పౌర సరఫరాల శాఖ, భూగర్భ జల శాఖ, కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల ఆధ్వర్యంలో ఈ సంబరాలను నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి పండుగ సందడిని నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, ప్రొఫెసర్ చంద్రావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆనంద్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ వేడుకలు కలెక్టరేట్‌లో పండుగ వాతావరణాన్ని నింపాయి.





కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పేదింటి ఆడబిడ్డలకు కేసీఆర్ భరోసా: మాద్రి పృథ్వీరాజ్



పటాన్‌చెరు అక్టోబర్ 17(విశాల తెలంగాణ ప్రతినిధి)

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా 160 మంది లబ్ధిదారులకు రూ.1,60,18,500 విలువైన చెక్కుల పంపిణీ.. కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ లిపటాన్‌చెరు: పేదింటి ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక అండగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ అన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు చెందిన 160 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,60,18,500 విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పృథ్వీరాజ్ సూచించారు.

Printed, Published and Owned by K. Madhava Reddy. Printed at New Vishnu Printing Press, Nagarkurnool, Mahabubnagar, Published from 14-150, Housing Board Colony, Nagarkurnool, Mahabubnagar, Telangana. Editor : K. Madhava Reddy Cell : 9490408898, 9963625600. RNI No. 2015/65610 e-mail: vishalatelanganadaily@gmail.com